RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com


ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 276 పేజీలు - 08 సోమవారం 31 ఆగస్టు 2026


## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# మూడు దశాబ్దాల నిరీక్షణకు తెర..





## నేడు వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభం

- మార్కాపురంలో కొత్త చరిత్ర ఆవిష్కృతం కాబోతోందన్న సీఎం చంద్రబాబు
- 30 ఏళ్ల వెలిగొండ కలను నిజం చేస్తున్నామన్న ముఖ్యమంత్రి
- నల్లమల కొండల గుండా నల్లమల సాగర్‌లోకి కృష్ణా జలాలు
- తొలి దశలో లక్షలాది మందికి సాగు, తాగునీటి ప్రయోజనం
- రేపు వెలిగొండ పండుగ వద్ద కలుద్దామంటూ ప్రజలకు పిలుపు

**తొలి అక్షరం/అమరావతి, ఆగస్టు 30:** మార్కాపురం జిల్లా గడ్డపై సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. మూడు జిల్లాల్లోని లక్షలాది మంది ప్రజల భవిష్యత్తుకు తొలి అడుగు పడనుందని, రేపు కొత్త చరిత్ర ఆవిష్కృతం కాబోతోందని ఆయన తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. కరవు పీడిత ప్రాంత ప్రజలు మూడు దశాబ్దాలుగా కంటున్న వెలిగొండ కల, **మిగతాది 2లో...**

# ప్రధాని మోదీకి ఉజ్బెకిస్థాన్ అత్యున్నత పౌర పురస్కారం

- 'ఓలియ్ దరాజలీ దోస్తిలిక్' అవార్డును ప్రదానం చేసిన అధ్యక్షుడు మిర్జియోయెవ్
- 30కి పైగా అంతర్జాతీయ అవార్డులు అందుకున్న భారత నేతగా మోదీ రికార్డు
- తాష్కెంట్‌లో ఇరు దేశాల మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు
- ఉజ్బెకిస్థాన్‌లో ప్రత్యేక యోగా సెషన్‌ను వీక్షించిన ప్రధాని



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని చేర్చుకున్నారు. మధ్య ఆసియా దేశమైన ఉజ్బెకిస్థాన్ తమ దేశ అత్యున్నత పురస్కారమైన 'ఓలియ్ దరాజలీ దోస్తిలిక్' ఆర్డర్‌తో ఆయన్ను సత్కరించింది. ఆదివారం తాష్కెంట్‌లో జరిగిన కార్యక్రమంలో ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయెవ్ ఈ పురస్కారాన్ని మోదీకి ప్రదానం చేశారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ గౌరవం దక్కింది.

ఈ పురస్కారంతో, ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా అత్యధిక అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్న భారత నేతగా తన రికార్డును మరింత పదిలం చేసుకున్నారు. ఇప్పటివరకు ఆయన **మిగతాది 2లో...**



# మరో జల ప్రళయం..?

## నేపాల్‌లో హై అలర్ట్ జారీ

- నేపాల్‌లోని భోటే కోశి నదికి ఆకస్మిక వరద హెచ్చరిక జారీ
- నదిలో ప్రవాహం పెరిగిన శబ్దాలు రావడంతో అప్రమత్తమైన అధికారులు
- రసువా, నువాకోట్, ధాదింగ్ జిల్లాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచన
- హిమానీనదం విస్ఫోటనం తర్వాత మరో సంక్షోభంతో నేపాల్ ఆందోళన

**తొలి అక్షరం/అమరావతి, ఆగస్టు 30:** ఇటీవలే హిమానీనదం విస్ఫోటనం కారణంగా తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న నేపాల్‌ను మరో ముప్పు భయపెడుతోంది. భోటే కోశి నదిలో నీటి ప్రవాహం ఆకస్మికంగా పెరగడంతో జాతీయ విపత్తు అవాయ తగ్గింపు, నిర్వహణ అథారిటీ (ఎన్‌డీఆర్ఆర్ఎంఏ) నేడు తీవ్ర వరద హెచ్చరికలు జారీ చేసింది. నదీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు, స్థానిక అధికారులు అత్యంత **మిగతాది 2లో...**

# దేశవ్యాప్తంగా ముగిసిన నీట్ పీజీ-2026 పరీక్ష..

- జైపూర్‌లో కొందరికి మళ్లీ నిర్వహణ
- మొత్తం 2.65 లక్షల మందికి పైగా హాజరైన అభ్యర్థులు
- జైపూర్‌లో విద్యుత్ అంతరాయం... 2,445 మందికి మళ్లీ పరీక్ష
- సెప్టెంబర్ 5న ప్రభావిత విద్యార్థులకు తిరిగి పరీక్ష నిర్వహణ
- భారీ భద్రత, నిఘా మధ్య పరీక్షలు నిర్వహించిన ఎన్‌బీఈఎంఎస్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 30:** దేశవ్యాప్తంగా మెడికల్ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్-పీజీ 2026 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 2.65 లక్షల మందికి పైగా అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. అయితే, జైపూర్‌లోని ఒక పరీక్షా కేంద్రంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో అక్కడి అభ్యర్థులకు మళ్లీ పరీక్ష **మిగతాది 2లో...**

# 77వసారి ఢిల్లీకి సీఎం రేవంత్

- మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై మంతనాలు







# మొక్కలు నాటే లక్ష్యం 91 శాతం పూర్తి

- ఇంటికో పండ్ల మొక్క..ఆరోగ్యానికి బంగారు బాట- వనమహోత్సవ పురోగతి సమీక్షలో మంత్రి సీతక్క




# మాజీ మంత్రి ధర్మాన పై కేసు

- బలవంతంగా గృహ ప్రవేశాలు చేయించారని ఆరోపణ
- ధర్మానతో పాటు మరో ఏడుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు
- గృహనిర్మాణ శాఖ డీఈఈ ఫిర్యాదుతో పోలీసుల చర్యలు
- హుద్‌హుద్ బాధితుల ఇళ్ల పంపిణీలో వివాదం

**తొలి అక్షరం/అమరావతి, ఆగస్టు 30:** వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావుపై శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా గృహ ప్రవేశాలు చేయించారన్న ఆరోపణల నేపథ్యంలో శనివారం **మిగతాది 2లో...**


# హైదరాబాద్‌లో భారీ భూ కుంభకోణం

- రూ.500 కోట్ల భూమిని ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించే కుట్ర
- ఉపసంహరించుకోవాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్
- సీఎం ఎ.రేవంత్‌రెడ్డికి లేఖ




# నేపాల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు

- రంగంలోకి భారత్, చైనా రెస్క్యూ బృందాలు
- 788కి పెరిగిన మృతుల సంఖ్య ఇప్పటి వరకు 2502 మంది గల్లంతు




# ప్రచారం కోసమే జగన్పై నిందలు

## విజయసాయిపై సజ్జల ఫైర్

**తొలి అక్షరం/అమరావతి, ఆగస్టు 30:** వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి విజయసాయి రెడ్డి విమర్శలపై తీవ్రంగాస్పందించారు. విజయసాయిని జగన్ గతంలోఎంతో అభిమానించారని, ఇప్పుడు సొంత రాజకీయాల కోసం, ప్రచారం కోసం జగన్ ను, వైసీపీనిఆయన విమర్శించడం సరికాదని అన్నారు. విజయసాయి రెడ్డి సొంతంగా రాజకీయాలు చేసుకోవచ్చుని, అయితే తమను టార్గెట్ చేస్తే మాత్రం గట్టిగాస్పందిస్తామని సజ్జల హెచ్చరించారు. విజయసాయి **మిగతాది 2లో...**



# ప్రధాని మోదీకి ఉజ్బెకిస్థాన్ అత్యున్నత పౌర పురస్కారం

(మొదటి పేజీ తరువాయి)

30కి పైగా ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారాలు, గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. గత జులైలోనే ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ఆ దేశ అత్యున్నత పురస్కారం 'బింటాంగ్ ఆదిపుర్న'ను మోదీకి బహూకరించిన విషయం తెలిసిందే.

రెండు రోజుల పర్యటన నిమిత్తం ఉజ్బెకిస్థాన్ వెళ్లిన ప్రధాని మోదీకి తాష్కెంట్‌లో ఘన స్వాగతం లభించింది. అధ్యక్షుడు మిర్జియోయెవ్ స్వయంగా మోదీకి స్వాగతం పలికారు. అనంతరం ఇరు నేతల మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.తన పర్యటనలో భాగంగా, ప్రధాని మోదీ ఓ ప్రత్యేక యోగా సెషన్‌ను వీక్షించారు. ఉజ్బెకిస్థాన్‌కు చెందిన 52 మంది యోగా అభ్యాసకులు ఇందులో పాల్గొన్నారు. వారి ప్రదర్శనను ప్రశంసించిన మోదీ, ఉజ్బెకిస్థాన్‌ను యోగాతో అనుసంధానిస్తున్నందుకు అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. 'ఉజ్బెకిస్థాన్ యోగాను ప్రేమిస్తోంది!' అంటూ ఈ వీడియోను తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ ఏడాది జూన్‌లో అహ్మదాబాద్‌లో జరిగిన ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న ఆరుగురు క్రీడాకారులు కూడా ఈ ప్రదర్శనలో ఉండటం విశేషం.

# మరో జల ప్రళయం..?

(మొదటి పేజీ తరువాయి)

అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించింది.టిబెట్ సరిహద్దు సమీపంలో హిమాలయాల్లో హిమానీనదం కూలిపోవడంతో అనేక గ్రామాలు ధ్వంసమై, భారీ వరదలు సంభవించిన విషయం తెలిసిందే. ఈ పెను విషాదం నుంచి కోలుకోకముందే ఇప్పుడు భోటే కోశి నది నుంచి మరో ప్రమాదం పొంచి ఉంది.

"భోటే కోశి నదిలో వరద ప్రవాహం పెరిగిన శబ్దాలు వినిపించినట్టు రసువా జిల్లా పరిపాలన కార్యాలయానికి సమాచారం అందింది" అని ఎన్‌డీఆర్‌ఆర్ఎంఏ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ ద్వారా వెల్లడించింది. ఈ సమాచారం మేరకు రసువా, నువాకోట్, ధాదింగ్ జిల్లాల అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది. నది చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తదుపరి సమాచారం అందిన వెంటనే మరిన్ని వివరాలు అందిస్తామని తెలిపింది.

కొద్దిసేపటికే ఎన్‌డీఆర్‌ఆర్ఎంఏ మరో పోస్ట్ చేసింది. భోటే కోశిలో వరద ప్రవాహం మరింత పెరిగినట్లు నివేదికలు అందుతున్నాయని, అందువల్ల సహాయక చర్యల్లో పాల్గొంటున్న సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. "రసువాలోని భోటే కోశి నదిలో వరద ప్రవాహం మరింత పెరిగినట్లు తెలుస్తోంది. కాబట్టి రసువా, నువాకోట్, ధాదింగ్, చిత్వాన్ సహా ప్రభావిత ప్రాంతాలలో సహాయ, పునరావాస కార్యక్రమాలలో నిమగ్నమైన సిబ్బంది, నదీ తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" అని విజ్ఞప్తి చేసింది. ఈ ఆకస్మిక పరిణామంతో నేపాల్ అధికార యంత్రాంగం ఉలిక్కిపడింది. సహాయక బృందాలను అప్రమత్తం చేస్తూ, నష్టం జరగకుండా చర్యలు ముమ్మరం చేసింది.

# మాజీ మంత్రి ధర్మాన పై కేసు

(మొదటి పేజీ తరువాయి)

ఆయనతో పాటు మరో ఏడుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

గృహనిర్మాణ శాఖ శ్రీకాకుళం డీఈఈ వి.వి. సత్యాజీ అందజేసిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేసినట్లు ఎస్సై కరణం సురేశ్ వెల్లడించారు. గతంలో హుద్‌హుద్ తుపాను బాధితులైన మత్స్యకార కుటుంబాల కోసం ప్రభుత్వం గృహాలను నిర్మించింది. పంపిణీ సమయంలో కొంతమంది లబ్ధిదారులు అందుబాటులో లేకపోవడంతో ఆయా ఇళ్లను ఖాళీగా ఉంచారు.

ఈ నేపథ్యంలో తమకు ఆ ఇళ్లను కేటాయించాలని కోరుతూ వైసీపీకి చెందిన కొందరు మత్స్యకారులు గతంలో కలెక్టరుకు విన్నవించుకున్నారు. అయితే, గత మే 14వ తేదీన మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, జడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్యతో పాటు మరో ఆరుగురు మత్స్యకారులు నిబంధనలకు విరుద్ధంగా ఆ ఇళ్లలోకి బలవంతంగా ప్రవేశించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

డీఈఈ ఫిర్యాదు మేరకు మొత్తం ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై సురేశ్ వివరించారు. ఈ పరిణామం ప్రస్తుతం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది

# ప్రచారం కోసమే జగన్పై నిందలు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలను ఇకపై పట్టించుకోబోమని,పార్టీ నేతలు కూడా వాటికిప్రాధాన్యం ఇవ్వొద్దనిసూచించారు. జగన్ నాయకత్వాన్ని లక్ష్యంగాచేసుకుని వ్యక్తిత్వ హననం చేస్తున్నారని సజ్జల ఆరోపించారు. పేదల జీవితాల్లో మార్పు తీసుకొచ్చిందిజగనేనని, వైసీపీకి సుదీర్ఘకాలం నాయకత్వంవహించే సత్తా ఆయనకే ఉందన్నారు. పార్టీని వీడినవారి గురించి జగన్ ఎప్పుడూ ప్రతికూలంగామాట్లాడలేదనిచెప్పారు. జగన్ మతమార్పిడులనుప్రోత్సహించారని విజయసాయి చేసిన ఆరోపణలుదారుణమని సజ్జల మండిపడ్డారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకే జగన్, వైసీపీపైవిమర్శలు చేస్తున్నారని, విజయసాయి పబ్లిసిటీకోసమే ఈ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

# నేపాల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు

- రంగంలోకి భారత్, చైనా రెస్క్యూ బృందాలు
- 788కి పెరిగిన మృతుల సంఖ్య
- ఇప్పటి వరకు 2502 మంది గల్లంతు



**తొలి అక్షరం/ఖాట్మండ్ : ఆగస్టు 30:** నేపాల్‌లో జల ప్రళయం సృష్టించిన ముప్పునకు మృతుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఆకస్మిక వరదలతో మృతుల సంఖ్య 788కు చేరిందని నేపాల్ పోలీసులు తెలిపారు. తాజా గణాంకాల ప్రకారం.. చిత్వాన్ జిల్లాలో అత్యధికంగా 264 మంది మరణించారు. ఆ తర్వాత నవల్పరాసి ఈస్ట్‌బిలో 194, నవల్పరాసి వెస్ట్‌బిలో 120, గూర్ఖాలో 58, నువాకోట్‌బిలో 52, ధాడింగ్‌బిలో 50, తన హున్‌బిలో 37, రుసువాలో 13 మంది ప్రాణాలు కోల్పో యారు. కాగా, నేపాల్ వరదల్లో ఇప్పటి వరకు 2502 మంది గల్లంతు అయ్యారనీ, అందులో నేపాల్ పౌరులు ఉన్నారని ఎన్‌డీఆర్‌ఆర్ఎంఏ పేర్కొంది. గుర్తు తెలియని మృతదేహాలను గుర్తించే ప్రక్రియ కోసం, వాటిని దేశవ్యాప్తంగా 21 ఆస్పత్రులలో భద్రపరిచినట్టు వివరిం చింది. ప్రస్తుతం 239 మంది క్షతగాత్రులు ఆస్ప త్రులలో చికిత్స పొందుతున్నారని పేర్కొంది. మరోవైపు 20వేల మంది భద్రతా సిబ్బంది భూమార్గం ద్వారా ఇప్పటివరకు మొత్తం 8,730 మందిని సురక్షిత ప్రాం తాలకు చేర్చారు. వైమానిక సిబ్బంది 363 హెలికాప్టర్ ట్రిప్పుల ద్వారా 236 మంది విదేశీయులతో సహా 3,081 మందిని సురక్షితంగా బయటకు తీసుకొ చ్చారు. వరదల్లో చిక్కుకున్న ఒక హైడ్రోపవర్ టన్నెల్ నుంచి 279 మందిని రక్షించారు. మరోవైపు శిథిలాల కింద ఉన్నవారిని రక్షించేందుకు భారత్, చైనా స్పెషల్ రెస్క్యూ బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. కాగా, గుర్తుపట్ట లేనంతగా ఛిద్రమైన మృత దేహాలకు డీఎన్ఏ పరీక్షలు, సామూహిక అంత్య క్రియలతో నేపాల్‌లో హృదయవిదారక పరిస్థితులు నెలకొన్నాయి.

# దేశవ్యాప్తంగా ముగిసిన నీట్ పీజీ-2026 పరీక్ష..

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించనున్నట్లు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ పకటించింది.

దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 339 నగరాల్లో ఏర్పాటు చేసిన 1,111 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించారు. మొత్తం 2.73 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, వీరిలో 2,65,980 మంది పరీక్షకు హాజరయ్యారని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. పరీక్షల నిర్వహణ ప్రక్రియ అత్యంత భద్రత నడుమ, సజావుగా సాగిందని ఎన్‌బీఈఎంఎస్ ఒక ప్రకటనలో సంతృప్తి వ్యక్తం చేసింది.పరీక్షల నిర్వహణ దేశవ్యాప్తంగా సజావుగా సాగినప్పటికీ, జైపూర్‌లోని ఒక కేంద్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కారణంగా సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో అక్కడ పరీక్ష రాస్తున్న 2,445 మంది అభ్యర్థులు ఇబ్బందులు పడ్డారు. ఈ ప్రభావిత విద్యార్థుల కోసం సెప్టెంబర్ 5వ తేదీ మధ్యాహ్నం తిరిగి పరీక్ష నిర్వహించనున్నట్లు ఎన్‌బీఈఎంఎస్ స్పష్టం చేసింది. అభ్యర్థులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని, విద్యార్థులందరికీ సమాన అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని బోర్డు తెలిపింది. వారికి పరీక్షా కేంద్రం వివరాలు త్వరలోనే తెలియజేస్తామని హామీ ఇచ్చింది.

పరీక్షల నిర్వహణను పకడ్బందీగా చేపట్టేందుకు ఎన్‌బీఈఎంఎస్ భారీ ఏర్పాట్లు చేసింది. దేశవ్యాప్తంగా 16 ప్రాంతీయ కమాండ్ సెంటర్లు ఏర్పాటు చేశారు. పరీక్షల తీరును పర్యవేక్షించేందుకు 2,527 మంది ఫ్యాకల్టీ సభ్యులను ఇండిపెండెంట్ అప్రైజర్లుగా నియమించారు. అదనంగా, 700 మందికి పైగా డీన్లు, డైరెక్టర్లు, సీనియర్ ప్రొఫెసర్లతో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను రంగంలోకి దించారు. అన్ని పరీక్షా కేంద్రాలను లైవ్ సీసీటీవీ నిఘాలో ఉంచారు. వీటిని ఢిల్లీ ద్వారకలోని ఎన్‌బీఈఎంఎస్ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ సెంటర్ నుంచి నిరంతరం పర్యవేక్షించారు. ఈ రియల్-టైమ్ నిఘా కోసం ఎన్‌బీఈఎంఎస్, టీసీఎస్‌కు చెందిన 190 మంది సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం పనిచేసింది.

పరీక్షల నిర్వహణ విజయవంతం కావడం వెనుక భాగస్వాములైన వైద్య సంస్థలు, ఫ్యాకల్టీ, భద్రతా ఏజెన్సీలు, టెక్నాలజీ బృందాల సమన్వయం ఉందని ఎన్‌బీఈఎంఎస్ పేర్కొంది. అభ్యర్థులు చూపిన సహనానికి, విశ్వాసానికి ధన్యవాదాలు తెలుపుతూ, పరీక్షల నిర్వహణలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరి కృషిని అభినందించింది.

# మూడు దశాబ్దాల నిరీక్షణకు తెర..

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణమ్మ జలాలతో కళ్లముందు నిజం కాబోతోందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

పశ్చిమ ప్రకాశం ప్రజల కష్టాలు తీర్చాలన్న సంకల్పంతో 1996లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు మొదటి దశను పూర్తి చేసి, ప్రారంభించే అవకాశం రావడం తనను భావోద్వేగానికి గురిచేస్తోందని, మనసుకు ఎంతో సంతోషాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వెలిగొండ కేవలం ఒక ప్రాజెక్టు కాదని, కరవుతో పోరాడిన రైతుకు భరోసా అని, ఫ్లోరైడ్ బాధిత కుటుంబాలకు ఆరోగ్య భద్రత అని, వలస వెళ్లిన యువతకు సొంతగడ్డపై భవిష్యత్తును ఇచ్చే ప్రగతి మార్గమని ఆయన అభివర్ణించారు.ఈ ప్రాజెక్టు మొదటి దశ ద్వారా 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి సురక్షిత తాగునీరు అందుబాటులోకి వస్తుందని చంద్రబాబు వివరించారు. ఈ మహాయజ్ఞం కోసం తమ భూములను, ఇళ్లను, పుట్టి పెరిగిన ఊళ్లను త్యాగం చేసిన 11 గ్రామాల నిర్వాసితులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. నల్లమల కొండలను చీల్చుకుంటూ నల్లమల సాగర్‌లోకి కృష్ణమ్మ జలాలు దూసుకువస్తాయని, ఆ ప్రాంత ప్రజల దశాబ్దాల నీటి కష్టాలను సమూలంగా కడిగేస్తాయని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. రేపటి నుంచి మొదలయ్యే వెలిగొండ జలసిరులు ఆ ప్రాంత అభివృద్ధికి కొత్త రెక్కలు తొడుగుతాయని అన్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని 'వెలిగొండ పండుగ' వద్ద కలుద్దామంటూ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.





## వెలిగొండ ప్రాజెక్టు ట్రయల్ విజయవంతం..

**హెడ్ రెగ్యులేటర్‌కు చేరుకున్న కృష్ణా జలాలు..**

ప్రకాశం జిల్లాతో పాటు పలు జిల్లాల దశాబ్దాల సాగు, తాగునీటి కలను సాకారం చేసే పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టులో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రాజెక్టు మొదటి దశకు సంబంధించి అధికారులు ఆదివారం నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతమైంది. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టంతో కరవు సీమలో ఆనందం వెల్లివిరుస్తోంది.

ఆదివారం ఉదయం అధికారులు కొల్లం వాగు వద్ద ప్రాజెక్టు గేట్లను ఎత్తి సొరంగ మార్గంలోకి కృష్ణా జలాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గేట్ల పనితీరు, సొరంగంలో నీటి ప్రవాహ వేగాన్ని, నీటి తరలింపు ప్రక్రియను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. సొరంగంలో పరుగులు తీసిన కృష్ణా జలాలు గంటవానిపల్లి క్రాస్ హెడ్ రెగ్యులేటర్‌కు చేరుకున్నాయి. ముందుజాగ్రత్త చర్యగా రెగ్యులేటర్ వద్ద సైరన్ మోగించి సమీప ప్రజలను అప్రమత్తం చేశారు. ట్రయల్ రన్ విజయవంతం కావడంతో అధికారులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీశైలం జలాశయం ముందు భాగం నుంచి సుమారు 43.5 టీఎంసీల కృష్ణా వరద జలాలను తరలించి, నల్లమల సాగర్‌లో నిల్వ చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. దీని ద్వారా ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని కరువు పీడిత, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించనున్నారు. ముఖ్యంగా మార్కాపురం వంటి పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల నీటి కష్టాలకు ఈ ప్రాజెక్టుతో శాశ్వత పరిష్కారం లభించనుంది. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

# హైదరాబాద్‌లో భారీ భూ కుంభకోణం

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 30:** హైదరాబాద్‌లోని అజామాబాద్ పారిశ్రామిక వాడలో గల రూ.500 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించే యత్నాన్ని విరమించుకోవాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ఆధీనంలో ఉన్న భూమిని సదరు సంస్థకు కాకుండా ఇతరులకు అప్పనంగా ధారాదత్తం చేసేందు కు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. బహిరంగ మార్కెట్లో వందల కోట్ల విలువ గల భూమిని కాంగ్రెస్ పార్టీకి చెందిన అనుయాయులకు తక్కువ ధరకు అప్పగించేందుకు చేస్తున్న ప్రయత్నాలను వెనక్కి తీసుకోవాలన్నారు. మూడు దశాబ్దాలుగా ఆయిల్‌ఫెడ్ ఆధీనంలో 3 ఎకరాల 23 గుంటల భూమి ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన రూ.87 కోట్లు చెల్లించడానికి సొంత ప్రభుత్వ సంస్థ అయిన ఆయిల్‌ఫెడ్ సిద్ధంగా ఉన్నా, వారిని కాదని ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించడం వెనుక దాగిన కుట్రను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన కాంగ్రెస్ సర్కార్ రియల్ ఎస్టేట్ ఏజెన్సీగా మారిపోయిందని విమర్శించారు. 1987లోనే సుప్రీంకోర్టు ప్రయివేట్ సంస్థకు మొట్టికా యలు వేసి ప్రభుత్వానిదే హక్కు అని తేల్చినా కమీషన్ల కోసం కాంగ్రెస్ నేతలు తీర్పులనే తుంగలో తొక్కారని లేఖలో పేర్కొన్నారు. ఒక్క అజామాబాద్ అనే కాకుండా కోకాపేట, రాయదుర్గం, గచ్చిబౌలిలోనూ కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ దందా నడిపిస్తోందని ఆరోపించారు. స్వార్థం కోసం ఇష్టారాజ్యంగా ఆస్తులు అమ్ముకుంటూ పోతే భవిష్యత్‌లో గుడికి, బడికి, చివరికి స్మశానానికి కూడా రాష్ట్రంలో స్థలం మిగలదని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి ఈ అక్రమ కేటాయి ంపును రద్దు చేసి, ఆ భూమిని ఆయిల్‌ఫెడ్‌కే దక్కేలా ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల సొత్తును ప్రయివేట్ వ్యక్తులకు దోచిపెడితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

# 77వసారి ఢిల్లీకి సీఎం రేవంత్

- మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై మంతనాలు

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 30:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు ఢిల్లీ వెళ్తున్నారు. సెప్టెంబర్ 3వ తేదీన ఆయన ఢిల్లీ పర్యటనకు వెళ్తారని సీఎం కార్యాలయం మీడియాకు లీకులు ఇచ్చింది. సీఎం ఢిల్లీకి వెళ్లడం ఇది 77వ సారి. సీఎం వెంట పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మరో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా వెళ్తారని చెప్తున్నారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ క్రమశిక్షణ వంటి అంశాలపై కాంగ్రెస్ అధిష్ఠానంతో వీరు చర్చిస్తారని తెలిసిందిమంత్రివర్గ విస్తరణ మీద చర్చలు జరుగుతాయని సీఎంవో కార్యాలయం లీకులు వదిలింది. దీనిని అధికారిక పర్యటనగా చెప్పుకొనేందుకు రాష్ట్రానికి సంబంధించిన విభజన హామీలు, పెండింగ్‌లో ఉన్న కేంద్ర నిధుల విడుదల అంశాలపై సీఎం పలువురు కేం ద్ర మంత్రులతో భేటీ అయ్యేందుకు సమయం కోరినట్టు చెప్తున్నారు


# మొక్కలు నాటే లక్ష్యం 91 శాతం పూర్తి

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 30:**

రాష్ట్ర వ్యాప్తంగా వనమహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, పచ్చని రాష్ట్రంతో పాటు ఆరోగ్యకరమైన తెలంగాణ నిర్మాణానికి ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో చేపట్టిన వనమహోత్సవ పురోగతిపై ఆదివారం సమీక్షించారు. కమిషనర్ దివ్య దేవరాజన్, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మితో కలిసి జిల్లాల వారీగా మొక్కలు నాటడం, ఇంటి ఆవరణల్లో మొక్కల పంపిణీ, గుంతల తవ్వకం, మొక్కల మనుగడపై ఈ సమీక్షలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది శాఖ పరిధిలో 6.18 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు 5.61 కోట్లకు పైగా మొక్కలు నాటినట్లు అధికారులు మంత్రికి వివరించారు. దీంతో లక్ష్యంలో 91 శాతం మేర మొక్కల నాటడం పూర్తయిందని తెలిపారు. గుంతల తవ్వకంలో కూడా 92 శాతం పురోగతి సాధించినట్లు వెల్లడించారు. జిల్లాల పనితీరును సమీక్షించిన మంత్రి సీతక్క, నిర్దేశించిన లక్ష్యాల సాధనలో అధికారులు చూపుతున్న చొరవపై సంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన లక్ష్యాన్ని కూడా వర్షాలు అనుకూలంగా ఉన్న ప్రస్తుత సమయంలో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అయితే మొక్కలు నాటడంతోనే బాధ్యత పూర్తికాదని మంత్రి స్పష్టం చేశారు.నాటిన ప్రతి మొక్క బతికి ఎదగడమే వనమహోత్సవం అసలు విజయమని అన్నారు. మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించడం, సంరక్షణ చర్యలు చేపట్టడం, మనుగడను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వనమహోత్సవంలో భాగంగా ఇంటి ఆవరణల్లో నాటేందుకు పెద్ద ఎత్తున మొక్కలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా పండ్ల మొక్కలను ప్రతి కుటుంబానికి చేరవేసే కార్యక్రమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ ఏడాది 2.75 కోట్ల పండ్ల మొక్కలను పంపిణి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఇంట్లో పండ్ల మొక్క పెంచడం అంటే కేవలం పచ్చదనం పెంచడం మాత్రమే కాదు.. కుటుంబ ఆరోగ్యానికి పెట్టుబడి పెట్టడం కూడా అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. జామ, ఉసిరి, మామిడి, సీతాఫలం, మునగ వంటి పండ్ల మొక్కలను ఇంటి వద్ద పెంచుకోవడం ద్వారా కుటుంబ సభ్యులకు తాజా, సహజమైన పోషకాహారం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ప్రతి ఇంట్లో పండ్ల మొక్క, ప్రతి గ్రామంలో విస్తారమైన పచ్చదనం ఉండేలా ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.

# మల్కాజ్‌గిరి కమిషనరేట్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

### • 162 మందిపై కేసులు • మల్కాజిగిరి ట్రాఫిక్-1 డీసీపీ కె.రాహుల్ రెడ్డి,ఐపీఎస్, ట్రాఫిక్ -11 డీసీపీ వి.శ్రీనివాసులు




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), ఆగస్టు30:** మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపారు.గడిచిన వారంలో (ఆగస్టు 23 నుండి 29 వరకు) నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మొత్తం 162 మందిని అదుపులోకి తీసుకున్నట్లు మల్కాజిగిరి ట్రాఫిక్-1 డీసీపీ కె.రాహుల్ రెడ్డి, ఐపీఎస్, ట్రాఫిక్ -11 డీసీపీ వి.శ్రీనివాసులు తెలిపారు. ఈ తనిఖీల్లో పట్టుబడిన వాహనాల్లో 135 రెండు చక్రాల వాహనాలు, 21 నాలుగు చక్రాల వాహనాలు, 5 ఆటోలు,ఒక భారీ వాహనం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. పట్టుబడిన 162 మంది కూడా పురుషులేనని, వీరిలో నలుగురికి రక్త్యంలో ఆల్కహాల్ మోతాదు (బిఏసి) 300 ఎంజీ/100 ఏంఎల్ కంటే ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామన్నారు. పట్టుబడిన వారందరినీ కోర్టు ముందు హాజరుపరుచనున్నట్లు వెల్లడించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాంతక ప్రమాదాలకు కారణమైతే భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్ 105 కింద తీవ్రమైన నేరంగా పరిగణించి కేసు నమోదు చేస్తామని డీసీపీలు స్పష్టం చేశారు.ఈ సెక్షన్ కింద నేరం రుజువైతే గరిష్టంగా 10 ఏళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా కూడా పడుతుందని హెచ్చరించారు.కాగా,గడిచిన వారంలో కోర్టులో 151 పాత డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పరిష్కారమయ్యాయని అందులో ఇద్దరికి జైలు శిక్షతో పాటు జరిమానా 8 మందికి సామాజిక సేవతో పాటు జరిమానా,మిగతా 141 మందికి జరిమానా విధించినట్లు తెలిపారు.రోడ్డు భద్రత దృష్ట్యా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం...

### రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన అజెండా

### విద్యా, వైద్యం, రహదారి, నీటిపారుదల రంగాల అభివృద్ధికి భారీగా నిధులు

### 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు కృషి

### చింతకాని, బోనకల్ మండలాల్లో రూ.131.61 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి

**తొలి అక్షరం/ఖమ్మం,జిల్లా, ప్రతినిధి,మధిర, ఆగస్టు -30:** దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మధిర నియోజకవర్గంలోని చింతకాని, బోనకల్ మండలాల్లో ప్రజలకు అవసరమైన రహదారులు, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వ్యవసాయ రంగాలకు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు ఆదివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.చింతకాని మండలంలోని కొదుమూరు ఎస్సీ కాలనీలో రూ.66 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, లచ్చగూడెంలో రూ.29 కోట్లతో నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణానికి, రూ.1.75 కోట్లతో లచ్చగూడెం నేరడ పీఆర్ రహదారి వరకు చింతకాని వందనం ఆర్అండ్‌బీ రహదారి నుంచి బీటీ రోడ్డు నిర్మాణానికి,





రూ.7 కోట్లతో లచ్చగూడెం అనంతారం బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.చింతకాని గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.44 లక్షలతో, నాగిలిగొండ ఎస్సీ కాలనీలో రూ.85 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, నాగిలిగొండ నుంచి తూటికుంట్ల వరకు రూ.5.25 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.బోనకల్ మండలంలోని నారాయణపురం ఎస్సీ కాలనీలో రూ.63 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి, రూ.1 కోటితో ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, రాయన్నపేట ఎస్సీ కాలనీలో రూ.19 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.నారాయణపురంలో రూ.80.84 లక్షలతో నిర్మించిన 1,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన పీఏసీఎస్ గోదాంను, మోటమర్రిలో రూ.24.50 లక్షలతో నిర్మించిన 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన పీఏసీఎస్ గోదాంను డిప్యూటీ సీఎం ప్రారంభించారు.అదేవిధంగా కలకోట - రాపల్లిగన్నవరం ముసలిమడుగులక్ష్మీపురం రహదారిని రూ.57 కోట్లతో కిలోమీటర్ 0/0 నుంచి 20/0 వరకు వెడల్పు చేసి పటిష్టం చేసే పనులకు, బ్రాహ్మణపల్లిగన్నవరం మీదుగా రాపల్లి వరకు ఉన్న పీడబ్ల్యూడీ రహదారిని రూ.26 కోట్లతో కిలోమీటర్ 0/0 నుంచి 8/0 వరకు వెడల్పు చేసి పటిష్టం చేసే పనులకు శంకుస్థాపనలు చేశారు. రాపల్లిలో రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు కూడా డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు.2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేస్తామని,అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన అజెండా అని, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని డిప్యూటీ సీఎం తెలిపారు.2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేసేందుకు బాటలు వేస్తున్నామని అన్నారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన జపాన్, కొరియా వంటి దేశాలతో తెలంగాణ పోటీ పడే విధంగా రాష్ట్రాన్ని నిలిపేందుకు ముఖ్యమంత్రి నాయకత్వంలో క్యాబినెట్, ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్,సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గ ప్రసాద్, విద్యుత్ శాఖ సీఈ అశోక్, ఎస్ఈ శ్రీనివాస చారి, ఆర్అండ్‌బీ ఎస్ఈ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, సీపీఓ శ్రీనివాస్, హౌజింగ్ పీడీ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రైతుల సాగునీటి కోసం ఈఎల్‌వీ భాస్కర్ పోరుబాట!

### - శివన్నగూడెం ప్రాజెక్ట్ పూర్తి.. రాచకొండ ఎత్తిపోతల పథకం మంజూరుకు హరీష్‌రావుకు వినతి

### - అసెంబ్లీలో గళమెత్తాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావును కలిసి వినతిపత్రం సమర్పించిన ఈఎల్‌వీ భాస్కర్



**తొలి అక్షరం/చౌటుప్పల్:ఆగస్టు 30:** మునుగోడు నియోజకవర్గ రైతుల సాగునీటి సమస్యల పరిష్కారం కోసం ఈఎల్‌వీ భాస్కర్ మరోసారి తనదైన శైలిలో ముందడుగు వేశారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న శివన్నగూడెం ప్రాజెక్ట్‌ను వెంటనే పూర్తి చేయడంతో పాటు, రాచకొండ ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం తక్షణమే మంజూరు ఇచ్చేలా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో గళమెత్తాలని బీఆర్ఎస్ పార్టీ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావును ఈఎల్‌వీ భాస్కర్ కోరారు.ఈ మేరకు హరీష్‌రావును స్వయంగా కలిసి రైతుల సాగునీటి సమస్యలు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పరిస్థితిని ఆయనకు వివరించి, వినతిపత్రాన్ని సమర్పించారు. మునుగోడు నియోజకవర్గం, రాచకొండ ప్రాంతంలోని రైతులకు సాగునీరు అందించేందుకు ఈ రెండు ప్రాజెక్టులు అత్యంత కీలకమైనవని భాస్కర్ వివరించారు.ఏళ్ల తరబడి ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉండటంతో రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని శివన్నగూడెం ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడం, రాచకొండ ఎత్తిపోతల పథకానికి మంజూరు సాధించడం కోసం ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని హరీష్‌రావును కోరారు.రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాలను బలంగా ప్రస్తావించి, రాచకొండ ప్రాంత రైతులకు సాగునీరు అందించే దిశగా ప్రభుత్వం నుంచి స్పష్టమైన నిర్ణయం వచ్చేలా కృషి చేయాలని ఈఎల్‌వీ భాస్కర్ విజ్ఞప్తి చేశారు.రైతుల సమస్యలను కేవలం ప్రస్తావించడమే కాకుండా.. వాటి పరిష్కారం కోసం సంబంధిత ప్రజాప్రతినిధులు, నాయకులను కలిసి వినతిపత్రాలు సమర్పిస్తూ కార్యాచరణకు దిగుతున్న ఈఎల్‌వీ భాస్కర్‌పై పలువురు రైతులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం తన ప్రయత్నాలను మరింత ఉధృతం చేస్తానని ఈ సందర్భంగా భాస్కర్ స్పష్టం చేశారు.

# పొలం గట్టున ఆత్మీయ పలకరింపు..

### - శ్రమజీవుల చెంతకు చేరిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**తొలి అక్షరం/ఖమ్మం,జిల్లా, ప్రతినిధి,మధిర, ఆగస్టు -30:** మండుటెండను సైతం లెక్కచేయకుండా రోజంతా పొలంలో చెమటోడ్చి పనిచేసిన ఆ శ్రమజీవులకు.. ఆదివారం ఓ మధురమైన జ్ఞాపకంగా మిగిలిపోయింది. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రాయన్నపేట శివారుల్లో కనిపించిన ఓ అరుదైన దృశ్యం అక్కడున్న ప్రతి ఒక్కరి హృదయాన్ని తాకింది. నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.. హంగూ ఆర్భాటాలకు దూరంగా, నేరుగా పంట పొలాల్లో కూలీ పనులు చేస్తున్న మహిళల వద్దకు వెళ్లారు.మధ్యాహ్న భోజనానికి సిద్ధమవుతూ క్యారేజీలు విప్పుకుంటున్న ఆడబిడ్డల మధ్యకు ఆయన ఓ సొంత అన్నలా అడుగులు వేశారు. హోదాను పక్కన పెట్టి.. వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు.“ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మీ ఇళ్లకు అందుతున్నాయా తల్లులారా?“ అంటూ ఆప్యాయంగా పలకరించారు. అధికారపు హంగులు, ఆర్భాటాలు లేకుండా.. వారితో ఆత్మీయత మాట్లాడారు.భట్టి విక్రమార్కను తమ మధ్య చూసిన ఆ మహిళల ముఖాల్లో ఒక్కసారిగా ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం తమ జీవితాల్లో వచ్చిన మార్పులను చెబుతూ వారు భావోద్వేగానికి లోనయ్యారు.“ఇప్పుడు ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంతోనే ఇంట్లో సంతోషంగా అన్నం వండుకుని తింటున్నాం.. మా పిల్లపాపలు కడుపునిండా అదే అన్నం తింటున్నారు“ అని చెప్పినప్పుడు వారి మాటల్లో కనిపించిన తృప్తి.. సంక్షేమ పథకాల అసలైన అర్థాన్ని కళ్లముందు నిలిపింది.కరెంటు బిల్లుల గురించి అడిగినప్పుడు.. “మాకు రూపాయి బిల్లు కూడా రావడం లేదు సార్.. ప్రభుత్వమే ఉచితంగా ఇస్తోంది“ అని వారు చెప్పిన మాటల్లో.. ఎన్నాళ్లుగానో మోస్తున్న ఆర్థిక భారాన్ని దించుకున్న నిశ్చింత స్పష్టంగా కనిపించింది.ఇటీవల హైదరాబాద్‌కు కూలీ పనుల కోసం వెళ్లిన సందర్భాన్ని గుర్తుచేసుకున్న ఆ మహిళలు.. ఉచిత బస్సు ప్రయాణం తమకు ఎంతగానో ఉపయోగపడిందని ఆనందంగా చెప్పారు. ప్రయాణ ఛార్జీల కోసం ఖర్చయ్యే డబ్బు మిగలడం.. తమ కుటుంబ అవసరాలకు ఎంతో ఆసరాగా మారిందని కృతజ్ఞతతో తెలిపారు.ఇందిరమ్మ ప్రజాప్రభుత్వం అందిస్తున్న పథకాలు మా జీవితాల్లో నిజమైన వెలుగులు నింపుతున్నాయని శ్రమజీవులు ఆనందంగా చెప్పారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, మీరు ఉచితంగా పొందుతున్న ప్రతి పథకానికి మీ తరఫున ఆర్థిక శాఖ ఆయా శాఖలకు క్రమం తప్పకుండా నిధులు చెల్లిస్తోందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించడం.. ఆ అవసరాలను తీర్చడం.. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ఈ ప్రజా ప్రభుత్వం అసలైన బాధ్యతని డిప్యూటీ సీఎం అన్నారు.





# నూతన వదువరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 30:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అమీన్ పేట వాస్తవ్యులు కుళ్ళ అరుణ -వెంకటేశ్వర్లు ల కుమారుడు మూర్తి -రమ్య ల వివాహ వేడుక కి హాజరై నూతనవదువరులను ఆశీర్వదించిన నర్సంపేట నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్,సూరిపల్లి సోసైటీ చైర్మన్ మాదటి శ్రీనివాస్, సోసైటీ డైరెక్టర్ కేవీ సుబ్బారెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్ మాజీ సోసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి మైనారిటీ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అన్వర్ కుళ్ళ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్త చేయూత పెన్షన్ దరఖాస్తుల గడువు పొడిగించాలి

### అర్హులైన ఒక్కరికీ సామాజిక భద్రతా పథకం దూరం కాకూడదు.

### బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్

**తొలి అక్షరం/చౌటుప్పల్ ఆగస్టు 30:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త చేయూత పెన్షన్ల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్న నేపథ్యంలో, దరఖాస్తుల చివరి తేదీగా ఆగస్టు 31, 2026ను నిర్ణయించింది. అయితే గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు తదితరులు వివిధ కారణాల వల్ల ఇప్పటికీ దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెన్షన్‌కు అర్హత ఉన్న ప్రతి



ఒక్కరికీ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అనేక గ్రామాల్లో ప్రజలకు దరఖాస్తు ప్రక్రియపై పూర్తి అవగాహన లేకపోవడంతో పాటు, అవసరమైన ధృవపత్రాలు అందుబాటులో లేకపోవడం, ఆన్‌లైన్ దరఖాస్తుల్లో సాంకేతిక సమస్యలు తలెత్తడం వంటి కారణాలతో చాలామంది అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోయారని పేర్కొన్నారు.కేవలం గడువు ముగిసిందనే కారణంతో ఒక్క అర్హుడు కూడా సామాజిక భద్రతా పథకానికి దూరం కాకూడదని, ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించాలని కార్తీక్ గౌడ్ కోరారు.అందువల్ల ఆగస్టు 31తో ముగియనున్న కొత్త చేయూత పెన్షన్ దరఖాస్తుల గడువును కనీసం మరో 15 రోజులు పొడిగించి, దరఖాస్తు చేసుకోలేకపోయిన అర్హులందరికీ మరో అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని బీసీ యువజన సంఘం తరఫున డిమాండ్ చేశారు.అదేవిధంగా గ్రామస్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## బాల్నే సదయ్యని పరామర్శించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 30:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బాల్నే ప్రశాంత్ తండ్రి బాల్నే సదయ్య కి కుడి కాలు కి గాయం కాగా హన్మకొండ లోని సేయింట్ థెరిసా హాస్పిటల్ లో చికిత్స జరుగుతుండగా హాస్పిటల్ కి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి తెలుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరంకు "భారత్ కళా వైభవ్-2026" అవార్డు




**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 30:** హైదరాబాద్‌లోని బిర్లా ప్లానిటోరియం భాస్కర ఆడిటోరియంలో ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ధూమ్ ధామ్" కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరంకు అత్యున్నత గౌరవం లభించింది. దివ్యాంగుల సంక్షేమం, హక్కులు, విద్య, ఉపాధి రంగాల్లో చేస్తున్న కృషికి గుర్తింపుగా "భారత్ కళా వైభవ్-2026" రాష్ట్రస్థాయి అవార్డును ప్రదానం చేశారు. ఈ అవార్డును డాక్టర్ ఎండీ ఆరిఫ్ వుద్దీన్ చేతుల మీదుగా ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నకిరేకంటి. అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్ అందుకున్నారు. ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని, దివ్యాంగుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తామని వారు తెలిపారు.


## ధైద సరిత మృతికి ధైద రవీందర్ నివాళి



**తొలి అక్షరం/రామన్నపేట 30:**

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన తన సమీప బంధువు ధైద సతీష్ సతీమణి ధైద సరిత అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధైద రవీందర్ వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ధైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 30:** సూర్యాపేటలోని సీతారామ కన్వెన్షన్ హాల్‌లో నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన పల్నాటి శ్యాంసుందర్ రెడ్డి – ఉమా దంపతుల కుమారుడు వెంకటసాయి వివాహ రిసెప్షన్ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధైద రవీందర్ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు నామిరెడ్డి కృష్ణారెడ్డి, బీరవోలు ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జోర్రిగల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 30:** వరంగల్ జిల్లా నర్సంపేట్ గిర్నిబావి జి ఆర్ బి కన్వెన్షన్ లో మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్. సునీత ల కుమారుడు మనోజ్ కుమార్ -సుజిత్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవ్ రెడ్డి టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్. జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండల ప్రెసిడెంట్ లావుడియా తిరుమల్ సొసైటీ చైర్మన్. మాదాటి శ్రీనివాస్. ఆవుల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ సొసైటీ డైరెక్టర్ కె.విసుబ్బారెడ్డి మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి నర్సంపేట్ కోర్ట్ ఏ జి పి బండి శివ కుమార్ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి వరంగల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు బోడ శ్రీకాంత్ నాయక్ నెక్కొండ మండల సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడిని సన్మానించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి,ఆగస్టు- 30:** తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు మునగాల వెంకటరత్నం ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదివారం సత్కరించారు. ఇటీవల హైదరాబాదులోని రవీంద్ర భారతి లో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ సేవలందిస్తూ దేశ సమగ్రతను జాతీయ సమైక్యతను కాంక్షిస్తున్నందున జాతీయ సమైక్యత అవార్డుతో పాటు ప్రశంశపత్రం పొందిన గ్రహీత ప్రముఖ జానపద సీనియర్ కళాకారులు పిట్టలదొర, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడు మునగాల వెంకటరత్నం ను చింతకాని లో రాష్ట్ర డిప్యూటీ సీఎం శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మత్తేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, చింతకాని గ్రామ సర్పంచ్ కిలారుమనోహర్ బాబు, తదితరులు వున్నారు.

## మిషనరీ చర్చి భూములను పరిరక్షించాలి

**- అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి : సెంటినరీ బాప్టిస్ట్ చర్చి హనుమకొండ కమిటీ డిమాండ్**








**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** మిషనరీ చర్చికి చెందిన భూములను పరిరక్షించాలని,వాటిలో ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సెంటినరీ బాప్టిస్ట్ చర్చి (సిబిసి) హనుమకొండ కమిటీ బాధ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు చర్చి ప్రాంగణం నుంచి అశోక జంక్షన్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మిషనరీ చర్చి భూములను వ్యక్తిగత,ఆర్థిక ప్రయోజనాల కోసం వినియోగించరాదని నిరసనకారులు నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిటీ బాధ్యులు మాట్లాడుతూ...ఏపీ హైకోర్టు పరిధిలో ఉన్న మిషనరీ చర్చి భూముల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టరాదని స్పష్టం చేశారు. చర్చి భూములను ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారంటూ మండల శ్రీనివాస్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మిషనరీలు,చర్చి సేవా కార్యక్రమాలకు సంబంధించిన భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు. చర్చి ఆస్తులపై ఎలాంటి అక్రమ కార్యకలాపాలు,ఆక్రమణలు లేదా నిర్మాణాలు జరగకుండా సంబంధిత అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని కోరారు. చర్చి భూముల పరిరక్షణ కోసం అవసరమైతే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సెంటినరీ బాప్టిస్ట్ చర్చి హనుమకొండ కమిటీ బాధ్యులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జి.జె.నిరంజన్ బాబు,ప్రెసిడెంట్ టి.క్రిస్టాఫర్ రూబెన్,సెక్రటరీ జి.విజయ్ స్వరూప్,ఉపాధ్యక్షులు విద్యాకర్,టి.మోజెస్ క్రిస్టాఫర్,ట్రెజరర్ బి.విజయ్ కుమార్,జాయింట్ సెక్రటరీలు జె.డానియేలు,జాన్సన్ ప్రసాద్,మత విశ్వాసకులు బోడ డిన్న,డా.పులి అనిల్ కుమార్,పాస్టర్ ఐజాక్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ ఫారాల సమర్పణకు 31 ఆగస్టు చివరి గడువు

**● ఓటరు వివరాల సవరణకు చివరి అవకాశం ● అర్హులందరూ సర్ ఫారాలు సమర్పించాలి ● మోత్కూల గూడ గ్రామ సర్పంచి జెట్ట లావణ్య రమేష్**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు30:** ప్రత్యేక సమగ్ర పునశ్చరణ సర్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల ఫారాల సమర్పణకు ఆగస్టు 31 చివరి తేదీ అని నందిగామ మండలం మోత్కూలగూడ గ్రామ సర్పంచ్ జెట్టా లావణ్య రమేష్ తెలిపారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ గడువులోపు తమ సర్ ఫారాలను సమర్పించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆమె కోరారు. ఇప్పటికే ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వారు తమ వివరాలను పరిశీలించుకోవడంతో పాటు, కొత్తగా 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే పేరు, చిరునామా తదితర వివరాల్లో మార్పులు లేదా సవరణలు అవసరమైన వారు కూడా సంబంధిత ఫారాలను తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు. ఖచ్చితమైన, పారదర్శకమైన, నవీకరించిన ఓటర్ల జాబితా తయారీకి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ పేర్కొన్నారు. గడువు ముగిసేలోపు అర్హులైన ఓటర్లందరూ సర్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఏఐఎఫ్ఐ రాష్ట్ర మహాసభల విజయవంతానికి ఉద్యమనిధి సేకరణ

**● సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో యాదగిరిగుట్టలో రాష్ట్ర 3వ మహాసభలు**

**● సి పి ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగొని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి**





**తొలి అక్షరం/చౌటుప్పల్ ఆగస్టు 30:** చౌటుప్పల్: యాదగిరిగుట్టలో సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో నిర్వహించనున్న ఏ ఐ ఎఫ్ ఐ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని సి పి ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగొని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. మహాసభల విజయవంతాన్ని కోరుతూ ఆదివారం చౌటుప్పల్‌లో ఏ ఐ ఎఫ్ ఐఆధ్వర్యంలో ఉద్యమనిధి, విరాళాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 8న యాదగిరిగుట్ట పట్టణంలో భారీ స్థాయిలో యువజన కవాతు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 9, 10 తేదీల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి హాజరయ్యే ప్రతినిధులతో రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మహాసభలకు యువత అధిక సంఖ్యలో తరలివచ్చి, పాలకులు అవలంబిస్తున్న విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్ ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజాస్వామ్య, లౌకిక విలువల పరిరక్షణ కోసం ఏఐఎఫ్ఐ నిరంతరం పోరాడుతోందని అన్నారు. యువత చెడు వ్యసనాలకు, చెడు మార్గాలకు దూరంగా ఉంటూ సమాజ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. దోపిడీ, అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమగ్ర యువజన విధానం అమలు, విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం ఏఐఎఫ్ఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో యాదగిరిగుట్టలో జరిగే రాష్ట్ర 3వ మహాసభలు భవిష్యత్ యువజన ఉద్యమాలకు దిక్సూచిగా నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ఐ జిల్లా సమితి సభ్యులు దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, ఏఐఎఫ్ఐజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, బద్దుల సుధాకర్, టంగుటూరు రాములు, నీళ్ల బిక్షపతి, సూర్వి నర్సింహా, ఏఐఎఫ్ఐనాయకులు సింగపంగ రమేష్, గడ్డం యాదగిరి, లాలు, మండల అధ్యక్షులు గుండెబోయిన భాస్కర్, దాసరి కృష్ణ, ఉబ్బు దర్శన్ పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన నీట్-పీజీ 2026 పరీక్ష..: అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి,ఆగస్టు- 30:** ఖమ్మం జిల్లాలో నీట్–పీజీ 2026పరీక్ష ఆదివారం ప్రశాంతంగా, సజావుగా ముగిసినట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాల్లో నీట్ పరీక్షా నిర్వహణకు రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్ష ప్రక్రియ పూర్తి పారదర్శకతతో జరిగినట్లు తెలిపారు. జిల్లాలో రెండు పరీక్షా కేంద్రాలకు 668 విద్యార్థులను కేటాయించగా, 642 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 26 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, అధికారులు వున్నారు.

## కాసం లక్ష్మారెడ్డి మరణించడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు ఎంపీ వేం నరేందర్ రెడ్డి

**- కాసం లక్ష్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన రాజ్యసభ ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్**





**తొలి అక్షరం/నెల్లికుదురు ఆగస్టు 30:** నెల్లికుదురు మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి ఇటీవల అనారోగ్యం మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని రాజ్యసభ ఎంపీ, వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యే మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, వారి కుటుంబాన్ని సందర్శించి కాసం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ప్రభుత్వ సలహాదారు రాజ్యసభ ఎంపీ వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాసం లక్ష్మారెడ్డి మరణించడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అలాంటి నాయకుడు కాంగ్రెస్ పార్టీకి దొరకడం కష్టమని చెప్పడం జరిగింది. అదేవిధంగా లక్ష్మారెడ్డి తల్లి సుగుణమ్మ మరియు అక్కలు లలిత ,హైమ, వారి కుటుంబీకులను ఓదార్చే లక్ష్మారెడ్డి చనిపోవడం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని ఈ ఆపద వచ్చిన మీ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పడం జరిగింది. ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యే మురళి నాయక్, మాట్లాడుతూ కాసం లక్ష్మారెడ్డి మరణించడం ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేని పరిస్థితిలో ఉన్నారాని రామన్నగూడెం గ్రామానికి మండలానికి కాంగ్రెస్ పార్టీకి లక్ష్మారెడ్డి చేసిన సేవలు మర్చిపోలేనివి అని కార్యకర్తలు అధైర్య పడవద్దని,చెప్పడం జరిగింది. అదేవిధంగా నెల్లికుదురు స్థానిక కేంద్రానికి చెందిన నెల్లికుదురు కాంగ్రెస్ పార్టీ మండల మహిళ నాయకురాలు హెచ్ అలివేలు ఇటీవలే గుండెపోటుతో మరణించడం జరిగింది. ఆ కుటుంబాన్ని రాజ్యసభ ఎంపీ వేం నరేందర్ రెడ్డి మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యే మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, పరామర్శించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సత్యపాల్ రెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాదవ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు, గొల్లపల్లి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ నాయక్, గంట సంజీవరెడ్డి, జిల్లా నాయకులు ఆకుతోట సతీష్, డిసిసి డైరెక్టర్ రావుల సతీష్, వివిధ గ్రామాల సర్పంచులు వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆంధ్రా అల్లుడి పెత్తనం ఏంటి?

**ఎమ్మెల్యే అల్లుడి ఒత్తిడితోనే హిందూ యువకులపై వేధింపులు**

**హనుమకొండ సీఐని వెంటనే సస్పెండ్ చేయాలి..**

**హిందూ పండుగలను అడ్డుకుంటే ఊరుకునేది లేదు**

**హిందూ పండుగలపై ఆంక్షలా..? అర్ధరాత్రి అరెస్టులా..?**

**ఇది ప్రజా పాలనా.. రాక్షస పాలనా..?**

**హిందూ యువకుల అరెస్టులపై రావు పద్మ రెడ్డి ఫైర్**





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ఎమ్మెల్యే ఆంధ్రా అల్లుడికి వత్తాసు పలుకుతున్న హనుమకొండ సీఐని వెంటనే సస్పెండ్ చేయాలని రావు పద్మ రెడ్డి డిమాండ్ చేశారు.పండుగల స్వేచ్ఛను హరిస్తే సహించబోమన్నారు. ఒక పక్షానికే కొమ్ముకాస్తున్నారా? పోలీసులపై రావు పద్మ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజకీయాలకు అతీతంగా ప్రతి హిందువు కోసం బిజెపి పోరాడుతుందన్నారు.అసలు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ఎవరు..? నాయిని రాజేందర్ రెడ్డి నా లేదా తన ఆంధ్రా అల్లుడా అని రావు పద్మ ప్రశ్నించారు.హనుమకొండ సిఐని వెంటనే సస్పెండ్ చేయాలని,అర్ధరాత్రి అరెస్టులు రాక్షస పాలనకు నిదర్శనం అన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ తమ పండుగలను స్వేచ్ఛగా జరుపుకునే రాజ్యాంగ హక్కు ఉందని,అయితే వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో హిందూ పండుగల సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించడంతో పాటు అర్ధరాత్రి వేళ యువకులను అరెస్టు చేయడం దారుణమని బీజేపీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పోటీ చేసిన అభ్యర్థి రావు పద్మ రెడ్డి ఆరోపించారు.కానీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో హిందూ పండుగల సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించడమే కాకుండా,రాత్రికి రాత్రే అర్ధరహితంగా అరెస్టులు చేయడం తీవ్రంగా ఖండించదగిన విషయం“ అని బిజెపి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పోటీ చేసిన అభ్యర్థి రావు పద్మ రెడ్డి మండిపడ్డారు .అర్ధరాత్రి వేళల్లో తండ్రి దొరక్కపోతే కొడుకును, కొడుకు దొరక్కపోతే తండ్రిని అరెస్ట్ చేయడం ఏ రకమైన రాక్షస పాలనో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.నియోజక వర్గానికి అసలు ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారా? అని ప్రశ్నించారు.“ఎమ్మెల్యేను మేము గౌరవిస్తాం... కానీ ఎమ్మెల్యే ఆంధ్రా అల్లుడి పెత్తనం ఏంటి? ఆయన చెప్పారని హనుమకొండ సీఐ ఒక పక్షానికే కొమ్ము కాస్తూ,హిందూ యువకులను వేధిస్తూ నిరంకుశంగా ప్రవర్తించడం సరికాదు. ఎమ్మెల్యే అల్లుడికి వత్తాసు పలుకుతున్న హనుమకొండ సీఐని వెంటనే సస్పెండ్ చేయాలి“ అని ఆగ్రహం వ్యక్తం చేశారు.హిందూ యువకులను అక్రమంగా అరెస్టు చేశారనే విషయం తెలుసుకున్న రావు పద్మ రెడ్డి,బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ తో కలిసి హనుమకొండ పోలీస్ స్టేషన్ కు చేరుకొని సీఐ ని ప్రశ్నించి పోలీసుల వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.అక్రమంగా అరెస్టు చేసిన బన్నీ,బంటి,రాహుల్ లను అక్కడికక్కడే విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ... బిజెపి,బిఆర్ఎస్, కాంగ్రెస్ అనీ రాజకీయాలకు అతీతంగా ప్రతి హిందువు హక్కుల కోసం,పండుగలను స్వేచ్ఛాయుత వాతావరణంలో జరుపుకోవడం కోసం తాము ఎప్పుడూ ముందుండి పోరాడతామని స్పష్టం చేశారు. ప్రశాంతంగా ఉండే వరంగల్ వాతావరణాన్ని దెబ్బతీసేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని, ఇలాంటి నిరంకుశ చర్యలు ఆపకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

# చిన్నవంగరలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ప్రతిష్టాత్మక కమిటీ ఏర్పాటు

**• అంబేద్కర్ ఆశయాలు కొనసాగాలని గ్రామాభివృద్ధి, సామాజిక ఐక్యత లక్ష్యంగా కమిటీ సభ్యుల ఏకగ్రీవ ఎంపిక**




**తొలి అక్షరం/పెద్దవంగర ఆగస్టు 30:** పెద్దవంగర మండలంలోని చిన్నవంగర గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రతిష్టాత్మక కమిటీని గ్రామ యువకులు, సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షుడిగా జలగం రంజాన్ ఎన్నికయ్యారు. వర్కింగ్ అధ్యక్షుడిగా యాసారపు భాస్కర్, రాంపాక యాకయ్య, వ్యవస్థాపక అధ్యక్షుడిగా యాసారపు వెంకన్న బాధ్యతలు చేపట్టారు.ఉపాధ్యక్షులుగా యాసారపు అనిల్, యాసారపు వీరాస్వామి, రాంపాక శేఖర్, జలగం బిక్షపతి, రమేష్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా యాసారపు ప్రవీణ్ డబ్బ యాసారపు ప్రవీణ్ ఎంపికయ్యారు.సహాయ కార్యదర్శులుగా జలగం సందీప్, యాసారపు యాకన్న బొండం. యాసారపు శ్రీను ఎన్నికయ్యారు. సోషల్ మీడియా కార్యదర్శిగా జలగం ప్రభాకర్, సాంస్కృతిక విభాగం బాధ్యతలను మధు(డీజే)కు అప్పగించారు.గౌరవ అధ్యక్షులుగా యాసారపు యాకన్న, యాసారపు కృష్ణ, జలగం బిక్షపతి, జలగం చిరంజీవి, జలగం భూపాల్ నియమితులయ్యారు. ముఖ్య సలహాదారులుగా జలగం లేనిన్, జలగం యాకయ్య, జలగం సుమన్, జలగం సమ్మయ్య, జలగం ఐలయ్య, జలగం కాంతారావు, రాంపాక నవీన్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు జలగం రంజాన్ మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలందరి సహకారంతో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. కొత్త కమిటీ సభ్యులకు గ్రామస్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పదవీ విరమణ చేసిన పంజాల అశోక్‌ను సత్కరించిన ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు...




**తొలి అక్షరం/ హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘంగా 34 సంవత్సరాలు విధులు నిర్వహించిన పంజాల అశోక్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఘనంగా సన్మానించారు.మడికొండ శివారులోని ఏ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ అభినందన సన్మానోత్సవ కార్యక్రమానికి విచ్చేసి పంజాల అశోక్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పదవి విరమణ చేసి మరో జీవితంలో అడుగుపెడుతున్న క్రమంలో కుటుంబ సభ్యులతో సమయాన్ని వెచ్చిస్తూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని,అలాగే ఆరోగ్యకరమైన అలవాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా పూర్తి చేసి పదవి విరమణ పొందడం గొప్ప విషయం అన్నారు.పంజాల అశోక్ ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు,పోలీస్ అధికారులు,టీఎన్జీవో అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగలు ఐక్యతకు ప్రతీకలు..

**యువత ఆవేశాలకు, ఈగోలకు దూరంగా ఉండాలి**

**అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరిన ఎమ్మెల్యే**

**రాగన్న దర్వాజ పోచమ్మ బోనాలు,పలారం ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** రాగన్న ద్వారజా పోచమ్మ బోనాల పండుగ సందర్భంగా పాలరాంబండి గ్రామంలో నిర్వహించిన బోనాల ఊరేగింపులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు బోనాల పండుగలు ప్రతీకలని అన్నారు.ప్రతి ఏటా ప్రజలంతా ఐక్యంగా,భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు.యువత ఆవేశానికి,ఈగోలకు,కక్షలకు లోనై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎమ్మెల్యే సూచించారు.చిన్న తప్పిదం కూడా ఒక వ్యక్తి జీవితంతో పాటు కుటుంబం మొత్తం తీవ్రంగా నష్టపోయే పరిస్థితికి దారితీస్తుందని హెచ్చరించారు.పండుగలను ఆనందంగా జరుపుకుంటూనే సమాజంలో పరస్పర సోదరభావం,శాంతి,ఐక్యతను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ అన్నదమ్ముల్లా కలిసిమెలిసి జీవిస్తే సమాజంలో ప్రశాంతత నెలకొంటుంది.యువత చెడు అలవాట్లకు,ఆవేశాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు కోసం కష్టపడాలి.యువతలో, ప్రజల్లో సానుకూల మార్పు తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలి అని ఎమ్మెల్యే అన్నారు.మన ఆచారాలు,సంప్రదాయాలను కాపాడుకుంటూ వాటిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం,ఆనందం, సుఖసంతోషాలు కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట అల్లుడు,యువజన నాయకుడు విష్ణు రెడ్డి,మాజీ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్,పోతుల శ్రీమాన్,నాయకులు తోట పవన్,కానుగంటి శేఖర్,బోనాల నిర్వాహకులు అరవింద్ అక్కినపల్లి,సుశీల్ మాడిశెట్టి,అఖిల్,హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.




# తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించారు.వాసవి భవన్,శాంతి నగర్,రైల్వే గేట్,వరంగల్ లోని ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి సహకారంతో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు శిరుప అనిల్,ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్,జిల్లా యువజన సంఘం అధ్యక్షులు యాద రవికుమార్ లు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు శిరుప అనిల్ మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించుకోవాలి,లేదంటే వారు చనిపోయే ప్రమాదం ఉంది,ఈ కార్యక్రమంలో రక్తదానం చేసి విజయవంతం చేసిన రక్తదాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ రక్తదాన శిబిరంలో 51 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గార్లపాటి శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి గార్లపాటి నాగేందర్,కోశాధికారి గందె శ్రీనివాస్,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు),పోలీస్ కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,రక్తదాతలు వైనాల రమేష్,వేణు,శంకర్ గోపాల్,రమేష్,విజయ్ కుమార్,వినయ్,సంతోష్,అశోక్,సదాశివుడు, మూర్తి,నాగేశ్వరరావు,విక్రమ్,రంజిత్,రవి,శ్రీనివాస్,సతీష్,అనిల్,సునీల్,సంతోష్,నిఖిల్,శ్రావణ్,రాజేష్ ,గజ్జెల సుమన్,ఉప్పరపల్లి రాజ్ కుమార్,ఊరటి రవికుమార్ అలువాల పృథ్వి,మునిగాల రాంప్రసాద్,ఎస్.కె.ముస్తఫా,రక్తదాతలు పాల్గొనడం జరిగింది.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ధనరాజ్ యాదవ్‌కు ఆహ్వానం

**ప్రగతినగర్‌లో సెప్టెంబర్ 4న ఘనంగా వేడుకలు**

**ప్రత్యేక పూజలు, చిన్నారుల వేషధారణలు, ఉట్టి సంబరంతో పాటు అన్నప్రసాద వితరణ**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఆగస్టు 30:** నిజాంపేట్: శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రగతినగర్‌లోని శ్రీనివాస నగర్ కాలనీ, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో సెప్టెంబర్ 4న శ్రీకృష్ణ యాదవ సేవా సమితి ఆధ్వర్యంలో జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్‌ను సమితి సభ్యులు కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ సందర్భంగా సురేందర్ కుమార్ యాదవ్, గోవింద్ యాదవ్, శివకుమార్ యాదవ్, రాజయ్య యాదవ్, విజయ్ యాదవ్, వాసు యాదవ్ తదితరులు ధనరాజ్ యాదవ్‌ను కలిసి కార్యక్రమ వివరాలను తెలియజేసి ఆహ్వానించారు. సెప్టెంబర్ 4న ఉదయం 8:30 గంటల నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో వేడుకలు ప్రారంభం కానున్నాయి. అనంతరం చిన్నారుల శ్రీకృష్ణ వేషధారణ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మహా నైవేద్యం, అన్నప్రసాద వితరణతో పాటు సంప్రదాయబద్ధంగా ఉట్టి సంబరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను విజయవంతం చేయాలని సమితి సభ్యులు కోరారు.

# వెల్‌జర్లలో అంబరాన్ని అంటిన పోచమ్మ బోనాల ఉత్సవాలు

- మీ చల్లని చూపులు గ్రామంపై ఉండాలి. సర్పంచ్
- మొక్కులు తీర్చుకున్న భక్తులు





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు30:** పోచమ్మ తల్లి ఉత్సవాలతో వెల్‌జర్ల గ్రామం భక్తిశ్రద్ధలతో మార్మోగింది. గ్రామ సర్పంచ్ ఆర్. బాబు నాయక్, గ్రామ మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలు వైభవంగా సాగాయి. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లీ.. మీ చల్లని చూపులు మా గ్రామంపై ఎల్లప్పుడూ ఉండాలి అంటూ భక్తులు వేడుకున్నారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ఎలాంటి ఆపదలు రాకుండా కాపాడాలని అమ్మవారిని ప్రార్థించారు. తమ ఇష్టదైవానికి మొక్కుకున్న భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మహిళల భక్తి గీతాలు, డప్పుల మోత, అమ్మవారి నామస్మరణతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉత్సవాల్లో పోతురాజు విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోతురాజు నృత్యాలు, విన్యాసాలను చూసేందుకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చిన్నారులు, యువత ఉత్సాహంగా పాల్గొనడంతో వేడుకలకు మరింత శోభ చేకూరింది. పారంపర్య ఆచారాలను కొనసాగిస్తూ గ్రామ ప్రజలంతా ఐక్యంగా నిర్వహించిన పోచమ్మ బోనాల ఉత్సవాలు వెల్‌జర్లలో భక్తి వైభవాన్ని చాటిచెప్పాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో ముదిరాజుల ఆధ్వర్యంలో పెద్దమ్మ బోనాలు




**తొలి అక్షరం :వలిగొండ, ఆగస్టు 30:** ఈరోజు వలిగొండలోని, పెద్దమ్మ బోనాలు, ఘనంగా నిర్వహించారు, ఆడపడుచులు ఆనంద కేరింతలతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు, తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయ చిహ్నంగా ఈ బోనాలు, తెలంగాణ అంటేనే బోనాల జాతర, ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, కుల పెద్దలు కమిటీ సభ్యులు బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ దరఖాస్తులకు రేపే చివరి గడువు

**పెన్షన్ దరఖాస్తులకు నేటితో ముగియనున్న గడువు**

**అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు30:** చేయూత పెన్షన్ కోసం దరఖాస్తుల స్వీకరణకు సోమవారం చివరి గడువు అని ఫరూక్ నగర్ మండలం గిరాయిగుట్ట తండా సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని ఆమె కోరారు. గ్రామంలోని వార్డుల వారీగా అర్హత కలిగిన వారు సోమవారం మధ్యాహ్నంలోగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో తమ దరఖాస్తులతో పాటు అవసరమైన పత్రాలను సమర్పించాలని సూచించారు. చివరి రోజు వరకు వేచి ఉండకుండా ముందుగానే దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. అవసరమైన ధ్రువపత్రాలు సక్రమంగా జత చేయాలని, పూర్తి వివరాలతో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. అర్హత ఉన్న వారు ఎవరూ ఈ అవకాశాన్ని కోల్పోకుండా వెంటనే స్పందించాలని సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ విజ్ఞప్తి చేశారు.

# చేయూత పెన్షన్ దరఖాస్తులకు రేపే చివరి గడువు

- పెన్షన్ దరఖాస్తులకు నేటితో ముగియనున్న గడువు
- అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్




**తొలి అక్షరం/నందిగామ, ఆగస్టు30:** చేయూత పెన్షన్ కోసం దరఖాస్తుల స్వీకరణకు సోమవారం చివరి గడువు అని నందిగామ మండలం మోత్కులగూడ గ్రామ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని ఆమె కోరారు. గ్రామంలోని వార్డుల వారీగా అర్హత కలిగిన వారు సోమవారం మధ్యాహ్నంలోగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో తమ దరఖాస్తులతో పాటు అవసరమైన పత్రాలను సమర్పించాలని సూచించారు. చివరి రోజు వరకు వేచి ఉండకుండా ముందుగానే దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. అవసరమైన ధ్రువపత్రాలు సక్రమంగా జత చేయాలని, పూర్తి వివరాలతో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. అర్హత ఉన్న వారు ఎవరూ ఈ అవకాశాన్ని కోల్పోకుండా వెంటనే స్పందించాలని సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ విజ్ఞప్తి చేశారు.

# మిషనరీ చర్చి భూములను పరిరక్షించాలి: సీబీసీ కమిటీ డిమాండ్

**- భారీ నిరసన ర్యాలీ,అక్రమ నిర్మాణాలపై జిల్లా కలెక్టర్, అధికారులకు విజ్ఞప్తి**




**తొలి అక్షరం/హనుమకొండ, ఆగస్టు 30:** మిషనరీ చర్చికి చెందిన విలువైన భూములను తక్షణమే పరిరక్షించాలని, ఆ స్థలాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సెంటినరీ బాప్టిస్ట్ చర్చి (CBC) హనుమకొండ కమిటీ బాధ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం హనుమకొండలోని చర్చి ప్రాంగణం నుండి అశోక జంక్షన్ వరకు కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మిషనరీ చర్చి భూములను వ్యక్తిగత, ఆర్థిక ప్రయోజనాల కోసం స్వార్థపరులు వినియోగించరాదని నిరసనకారులు పెద్దెత్తున నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ... ఏపీ హైకోర్టు పరిధిలో (కోర్టు వివాదంలో) ఉన్న మిషనరీ చర్చి భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని స్పష్టం చేశారు. చర్చి భూములను ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న మండల శ్రీనివాస్ రెడ్డిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మిషనరీలు, చర్చి సేవా కార్యక్రమాల కోసం కేటాయించిన భూములను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. చర్చి ఆస్తులపై ఎలాంటి అక్రమ ఆక్రమణలు, నిర్మాణాలు జరగకుండా జిల్లా యంత్రాంగం, సంబంధిత అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని కోరారు. చర్చి భూముల పరిరక్షణ కోసం అవసరమైతే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని కమిటీ బాధ్యులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీబీసీ హనుమకొండ కమిటీ ప్రతినిధులు జి.జె. నిరంజన్ బాబు, ప్రెసిడెంట్ టి. క్రీస్టాఫర్ రూబెన్, సెక్రటరీ జి. విజయ్ స్వరూప్, ఉపాధ్యక్షులు విద్యాకర్, టి. మోజెస్ క్రిస్టాఫర్, ట్రెజరర్ బి. విజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీలు జె. డానియేలు, జాన్సన్ ప్రసాద్, మత విశ్వాసకులు బోడ డిన్న, డా. పులి అనిల్ కుమార్, పాస్టర్ ఐజాక్ తదితరులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి.. ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించాలి

**- పదవుల కోసం కాదు.. ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి రావాలి: జింక వేణు**



**తొలి అక్షరం/మల్లంపల్లి ఆగస్టు 30:** యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవలో చురుకైన పాత్ర పోషించాలని జింక వేణు పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తి యువత చేతుల్లోనే ఉందని, యువతలో ఉన్న శక్తి, ఆలోచనా సామర్థ్యం, నాయకత్వ లక్షణాలను సమాజ అభివృద్ధికి వినియోగించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా జింక వేణు మాట్లాడుతూ.. రాజకీయాలు కేవలం పదవులు, అధికారం, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా ప్రజలకు సేవ చేసే పవిత్ర వేదికగా ఉండాలని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచే యువత ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

**ప్రజా సమస్యలపై యువత గళమెత్తాలి**

నిరుద్యోగం, విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, మౌలిక వసతులు తదితర సమస్యలపై యువతకు పూర్తి అవగాహన ఉండాలని జింక వేణు అన్నారు. ప్రజల మధ్య నిరంతరం ఉంటూ వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత సోషల్ మీడియా పోస్టులు, రాజకీయ చర్చలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలతో కలిసి పనిచేయాలని అన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిపై బాధ్యతాయుతంగా పోరాడితే ప్రజలకు న్యాయం చేయడంతో పాటు సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని పేర్కొన్నారు.

**నిజాయితీ, నిబద్ధతతో ముందుకు సాగాలి**

రాజకీయాల్లోకి వచ్చే యువతలో నిజాయితీ, నిబద్ధత, సేవాభావం తప్పనిసరిగా ఉండాలని జింక వేణు సూచించారు. ప్రజల విశ్వాసాన్ని సంపాదించడమే నిజమైన నాయకత్వానికి కొలమానమని అన్నారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే యువ నాయకత్వం నేటి సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. "పదవి కోసం రాజకీయాల్లోకి రావద్దు.. ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి రావాలి. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పనిచేసే యువ నాయకత్వం నేటి సమాజానికి అవసరం" అని జింక వేణు అన్నారు.

**ప్రతి గ్రామం నుంచి యువ నాయకత్వం రావాలి**

ప్రతి గ్రామం నుంచి యువత ప్రజాసేవలోకి వచ్చి గ్రామాభివృద్ధికి తమవంతు కృషి చేయాలని ఆయన కోరారు. యువతలో దాగి ఉన్న నాయకత్వ లక్షణాలను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలపై ఉందన్నారు. యువత రాజకీయాల్లోకి రావడం వల్ల కొత్త ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రజా సమస్యలపై కొత్త విధానాలు ముందుకు వస్తాయని తెలిపారు. అవినీతి, నిర్లక్ష్యం, సమస్యలను పట్టించుకోని ధోరణికి వ్యతిరేకంగా యువత ప్రజల పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి యువత భాగస్వామ్యం అత్యంత కీలకమని, నేటి యువత రేపటి నాయకత్వంగా ఎదిగి సమాజానికి దిశానిర్దేశం చేయాలని జింక వేణు ఆకాంక్షించారు. యువత ముందుకు వస్తేనే రాజకీయాల్లో కొత్త ఆలోచనలు, కొత్త నాయకత్వం, కొత్త మార్పులు సాధ్యమవుతాయని ఆయన తెలిపారు.

# రాజకీయం అయిపోయింది.. ఇక అభివృద్ధే మా లక్ష్యం

**బురదజల్లే రాజకీయాలు మాని అభివృద్ధికి సలహాలు ఇవ్వండి**

**ప్రతిపక్ష కౌన్సిలర్లకు పుర చైర్మన్ ధరవత్ మోహన్ నాయక్ సూచన**



**తొలి అక్షరం/కల్లూరు, ఆగస్టు 30 :** ఎన్నికలు ముగిసి దాదాపు ఐదు నెలలు గడిచిందని, ఇక రాజకీయాలకు స్వస్తి పలికి కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని కల్లూరు పుర చైర్మన్ ధరవత్ మోహన్ నాయక్ పిలుపునిచ్చారు. కల్లూరు మున్సిపాలిటీలో ప్రతిపక్ష పార్టీలు తమ వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించడం లేదని, అభివృద్ధి పనులు తమకు సమాచారం ఇవ్వకుండా చేపడుతున్నారని పదేపదే ఆరోపించడం పూర్తిగా అసత్యమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలిచి మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రోజునే ఎన్నికలు, రాజకీయాలు ముగిశాయని, ఇకపై అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసినట్లు మోహన్ నాయక్ తెలిపారు. ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లు గెలిచిన వార్డుల్లో కూడా ప్రజల ఆమోదంతో వారు ఎన్నికయ్యారని, ఆయా వార్డుల అభివృద్ధిలో వారికి పూర్తి ప్రాధాన్యత ఉంటుందని మొదటి నుంచే చెప్పామని, అదే విధంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. ప్రతిపక్ష కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకుండా, మున్సిపల్ ప్రోటోకాల్‌ను పాటించకుండా ఎక్కడా అభివృద్ధి పనులు చేపట్టలేదని స్పష్టం చేశారు. ప్రజలకు అధిక ప్రయోజనం చేకూరే పనులకే ప్రాధాన్యత ఇస్తున్నామని, సంబంధిత ప్రజాప్రతినిధులకు సమాచారం అందించిన తర్వాతే పనులు చేపడుతున్నామని తెలిపారు. తాను గతంలో బాధ్యతాయుతమైన సర్పంచ్ పదవిలో పనిచేసి ప్రస్తుతం పుర చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నానని, గ్రామీణ, పట్టణ పాలనలోని సమస్యలు, అభివృద్ధి అవసరాలపై పూర్తి అవగాహన ఉందని మోహన్ నాయక్ అన్నారు. పదే పదే రాజకీయాలు చేయడం, ఆరోపణలు చేయడం, బురద జల్లడం మానుకోవాలి అన్నారు. కల్లూరు అభివృద్ధికి సహకరించాలని విమర్శల కంటే మంచి సలహాలు, సూచనలు ఇస్తే వాటిని స్వాగతిస్తాం అని ఆయన పేర్కొన్నారు. నిజంగా కల్లూరు అభివృద్ధిని కోరుకునే వారైతే స్థానిక ఎమ్మెల్యే, కల్లూరు ప్రాంతానికి చెందిన మంత్రి వద్దకు వెళ్లి ప్రజా సమస్యలు, అభివృద్ధి అవసరాలపై వినతిపత్రాలు అందించాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికలు జరిగి దాదాపు ఐదు నెలలు గడిచిందని, కల్లూరు మున్సిపాలిటీలో ఇప్పట్లో ఎన్నికలు లేవనే విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు గుర్తించాలని అన్నారు. ఇకనైనా రాజకీయాలకు స్వస్తి పలికి కల్లూరు సమగ్ర అభివృద్ధికి అందరూ కలిసి సహకరించాలని పుర చైర్మన్ ధరవత్ మోహన్ నాయక్ కోరారు.

# ఆసియాకప్‌లో తొలి పోరుకు సిద్ధమైన భారత్.. ఎక్కడ చూడాలంటే?




మహిళల ఆసియా కప్ 2026లో టీమ్‌ఇండియా మరో కీలక పోరుకు సిద్ధమైంది. థాయ్‌లాండ్‌తో భారత్ తలపడనుంది. టోర్నీలో తమ స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకోవాలంటే ఈ మ్యాచ్‌లో విజయం సాధించడం భారత జట్టుకు కీలకం. మరోవైపు థాయ్‌లాండ్ కూడా బలమైన భారత జట్టుకు గట్టి పోటీ ఇవ్వాలని చూస్తోంది.ఎప్పుడు.. ఎక్కడ మ్యాచ్?భారత్, థాయ్‌లాండ్ మధ్య మహిళల టీ20 ఆసియా కప్ మ్యాచ్ ఆగస్టు 30న జరగనుంది. మ్యాచ్ దుబాయ్ వేదికగా నిర్వహించనున్నారు. భారత కాలమానం ప్రకారం మ్యాచ్ సమయానికి సంబంధించిన అధికారిక వివరాలను ప్రసార సంస్థలు వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం అనుసరించాలి.లైవ్ ఎక్కడ చూడొచ్చు?ఈ మ్యాచ్‌ను టీవీలో సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ద్వారా వీక్షించొచ్చు. మొబైల్, వెబ్ ప్లాట్‌ఫామ్‌లలో సోనీ లివ్ ద్వారా లైవ్ స్ట్రీమింగ్ అందుబాటులో ఉంటుంది.భారత్ జట్టులో ఎవరు ఉన్నారు?టీమ్‌ఇండియాకు అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో పాటు ప్రతిభావంతులైన యువ క్రికెటర్లు బలంగా నిలుస్తున్నారు. బ్యాటింగ్, బౌలింగ్, ఆల్‌రౌండ్ విభాగాల్లో భారత్‌కు మంచి ఎంపికలు ఉన్నాయి.భారత్ స్క్వాడ్:హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధానా, షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, యస్తికా భాటియా, దీప్తి శర్మ, రేణుకా సింగ్, రాధా యాదవ్, శ్రేయాంకా పాటిల్ తదితరులు.థాయ్‌లాండ్ కూడా సిద్ధమేమరోవైపు థాయ్‌లాండ్ మహిళల జట్టు భారత్‌తో పోరుకు సిద్ధమైంది. భారత బ్యాటింగ్ లైనప్‌ను అడ్డుకోవడంతో పాటు పవర్‌ప్లేలో వికెట్లు సాధించడం ఆ జట్టుకు ప్రధాన లక్ష్యంగా ఉండనుంది.భారత బలమేంటి?టీమ్‌ఇండియాకు టాప్ ఆర్డర్‌లో అనుభవం పెద్ద బలం. మంధానా, షఫాలీ వంటి బ్యాటర్లు వేగంగా పరుగులు సాధిస్తే భారత్ భారీ స్కోరు చేసే అవకాశం ఉంటుంది. ఆల్‌రౌండర్ దీప్తి శర్మతో పాటు భారత బౌలింగ్ విభాగం కూడా ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచగలదు.థాయ్‌లాండ్ మాత్రం ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆడితే భారత్‌కు ఇబ్బందులు సృష్టించే అవకాశం ఉంది. అందుకే ఈ మ్యాచ్‌ను టీమ్‌ఇండియా తేలిగ్గా తీసుకునే అవకాశం లేదు.మ్యాచ్ వివరాలు..మ్యాచ్: భారత్ vs థాయ్‌లాండ్

టోర్నీ: మహిళల టీ20 ఆసియా కప్ 2026

తేదీ: ఆగస్టు 30, 2026

వేదిక: దుబాయ్

# నేను వికెట్ టేకర్‌ని భయ్యా.. జీరో రిస్క్

భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ మరోసారి వార్తల్లో నిలిచాడు. సాధారణంగా అతడి పేరు వినగానే భారీ సిక్సర్లు, దూకుడైన బ్యాటింగ్ గుర్తుకొస్తుంది. కానీ తాజాగా దులీప్ ట్రోఫీలో బంతితోనూ తన సత్తా చాటాడు. ఈస్ట్ జోన్ తరపున ఆడుతున్న వైభవ్.. నార్త్‌ఈస్ట్ జోన్‌తో జరిగిన క్వార్టర్‌ఫైనల్‌లో కేవలం నాలుగు బంతుల వ్యవధిలో రెండు వికెట్లు పడగొట్టాడు. మూడు ఓవర్లలో 11 పరుగులే ఇచ్చి 2 వికెట్లు తీశాడు. ఈ ప్రదర్శన అనంతరం బీసీసీఐ డొమెస్టిక్ విడుదల చేసిన వీడియోలో వైభవ్ తన బౌలింగ్ గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. ముఖ్యంగా కెప్టెన్ ఇషాన్ కిషన్ తనకు బంతి ఇవ్వడాన్ని 'రిస్క్'గా భావించాడని చెప్పాడు. అయితే.. తనలోని అసలు బౌలర్ గురించి ఇషాన్‌కు తెలియదని నవ్వుతూ పేర్కొన్నాడు.

బ్యాట్‌తో విఫలం.. బంతితో అదరగొట్టాడు..!


నార్త్‌ఈస్ట్ జోన్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. అయితే బ్యాట్‌తో మాత్రం పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. కేవలం 6 బంతులు ఎదుర్కొని 8 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు.ఈస్ట్ జోన్ భారీ ఆధిక్యం సాధించిన తర్వాత నార్త్‌ఈస్ట్ జోన్ రెండో ఇన్నింగ్స్‌లోనూ వికెట్లు త్వరగా పడకపోవడంతో కెప్టెన్ ఇషాన్ కిషన్ అనూహ్య నిర్ణయం తీసుకున్నాడు. యువ వైభవ్ చేతికి బంతిని అందించాడు. ఆ అవకాశాన్ని 15 ఏళ్ల ఈ క్రికెటర్ పూర్తిగా సద్వినియోగం చేసుకున్నాడు.4 బంతుల్లో 2 వికెట్లు..!బంతి అందుకున్న కొద్దిసేపటికే వైభవ్ తన ప్రభావం చూపించాడు. మొదట కిషన్ లింగ్దోహ్‌ను పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత కేవలం మూడు బంతులకే ఇమ్లివతి లెమ్తుర్‌ను ఔట్ చేశాడు. దీంతో నాలుగు బంతుల వ్యవధిలోనే రెండు వికెట్లు అతడి ఖాతాలో చేరాయి.మొత్తంగా తన స్పెల్‌లో 3 ఓవర్లు వేసి 11 పరుగులు మాత్రమే ఇచ్చి 2 వికెట్లు సాధించాడు. అతడి బౌలింగ్‌తో నార్త్‌ఈస్ట్ జోన్ 75/5 నుంచి 79/7కు కుప్పకూలింది.'ఇషాన్ భయ్యా రిస్క్ తీసుకుంటున్నాడనుకున్నాడు..'

తన బౌలింగ్ గురించి మాట్లాడిన వైభవ్.. కెప్టెన్ ఇషాన్ కిషన్ తనకు బంతి ఇవ్వడాన్ని రిస్క్‌గా భావించాడని చెప్పాడు."వికెట్లు పడకపోవడంతో నాకు రెండు, మూడు ఓవర్లు బౌలింగ్ చేయమన్నారు. ఇషాన్ భయ్యా నాకు బంతి ఇవ్వడం రిస్క్ అనుకున్నాడు. కానీ.. నేను వికెట్ టేకర్‌నని ఆయనకు తెలియదు" అంటూ వైభవ్ సరదాగా వ్యాఖ్యానించాడు.'5 వికెట్లు తీసినా మూడు ఓవర్లే..'తనకు లభించిన అవకాశాన్ని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపైనే దృష్టి పెట్టినట్లు వైభవ్ చెప్పాడు."నేను ఐదు వికెట్లు తీసినా మూడు ఓవర్లకు మించి బౌలింగ్ చేసే అవకాశం




రాదని నాకు తెలుసు. అందుకే లభించిన సమయంలో సాధ్యమైనంత బాగా బౌలింగ్ చేయాలని అనుకున్నా. ఒకే ప్రాంతంలో బంతిని పదేపదే వేయాలని ప్రయత్నించా" అని వివరించాడు.బ్యాటింగ్‌లో రాణించలేకపోయిన తర్వాత బంతితో జట్టుకు సహకరించడం తనకు ఎంతో ఆనందంగా అనిపించిందని కూడా యువ ఆటగాడు చెప్పాడు. బ్యాటర్‌గా వికెట్ తీయడం ప్రత్యేకమైన అనుభూతి అని పేర్కొన్నాడు.

# ఫోర్బ్స్ ఇండియా 2026 జాబితాలో మనోళ్లే తోపులు..



భారత క్రికెటర్లకు మైదానంలోనే కాదు.. బ్రాండ్ ప్రపంచంలోనూ భారీ క్రేజ్ ఉంది. ఆటకు వీడ్కోలు పలికినా కొందరు దిగ్గజాల బ్రాండ్ విలువ ఏమాత్రం తగ్గలేదు. తాజాగా విడుదలైన ఫోర్బ్స్ ఇండియా షోస్టాపర్స్ 2026 జాబితాలో పలువురు భారత క్రికెటర్లు చోటు దక్కించుకున్నారు. వీరిలో విరాట్ కోహ్లీ అందరికంటే ముందున్నాడు. మొత్తం భారత సెలబ్రిటీల్లోనూ అగ్రస్థానాన్ని సొంతం చేసుకున్నాడు.నంబర్ వన్.. విరాట్ కోహ్లీభారత క్రికెటర్లలో అత్యంత విలువైన బ్రాండ్‌గా విరాట్ కోహ్లీ నిలిచాడు. అతడి బ్రాండ్ విలువ ఏకంగా రూ.3,542 కోట్లుగా ఫోర్బ్స్ జాబితా పేర్కొంది.కేవలం క్రికెటర్లలోనే కాదు.. దేశంలోని అన్ని రంగాల సెలబ్రిటీలను కలిపినా కోహ్లీదే అగ్రస్థానం.

బాలీవుడ్ స్టార్ షారుక్ ఖాన్, ప్రియాంక చోప్రా వంటి ప్రముఖులను వెనక్కి నెట్టి కోహ్లీ నంబర్ వన్‌గా నిలవడం విశేషం.క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కూడా ఈ జాబితాలో తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.

మాస్టర్ బ్లాస్టర్ బ్రాండ్ విలువ రూ.1,676 కోట్లుగా నమోదైంది.అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్ అయి ఎన్నో సంవత్సరాలు గడిచినా.. సచిన్ బ్రాండ్ ప్రభావం మాత్రం కొనసాగుతూనే ఉంది. మొత్తం సెలబ్రిటీల జాబితాలో ఆయన 8వ స్థానంలో నిలిచాడు.

నాలుగో స్థానంలో బుమ్రా..ప్రస్తుత తరం భారత క్రికెటర్లలో జస్‌ప్రీత్ బుమ్రా ఈ జాబితాలో అత్యంత విలువైన వారిలో ఒకడిగా నిలిచాడు.

అతడి బ్రాండ్ విలువ రూ.1,142 కోట్లు.ఫోర్బ్స్ జాబితాలో బుమ్రా మొత్తం 16వ స్థానంలో ఉన్నాడు.

మైదానంలో భారత పేస్ దళానికి నాయకుడిగా ఎదిగిన బుమ్రా.. వాణిజ్యంగానూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు.

# మీరు ఇంగువ వాడుతున్నారా? ఎవరెస్ట్, లాల్‌జీ గోధూ బ్రాండ్లకు FSSAI బిగ్ షాక్




మీరు మీ ఆహారంలో ఇంగువను ఉపయోగిస్తుంటే, ఈ వార్త మీకు ఉపయోగపడుతుంది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (FSSAI), రెండు కంపెనీల నుండి మిశ్రమ ఇంగువ అమ్మకాలపై నిషేధం విధించింది. ఆ కంపెనీలు ఎవరెస్ట్ ఫుడ్ ప్రొడక్ట్స్, లాల్జీ గోధూ, కంపెనీ. పరీక్షలలో వారి ఇంగువ నమూనాలలో కొన్ని నిర్ధారిత ఆహార ప్రమాణాలకు అనుగుణంగా లేవని వెల్లడైంది.


ఈ మొత్తం వ్యవహారం ఒక వినియోగదారుడి ఫిర్యాదు తర్వాత ప్రారంభమైంది. మార్కెట్లో అమ్ముతున్న ఒక బ్రాండ్ ఇంగువ నాణ్యతను ఆ ఫిర్యాదు ప్రశ్నించింది. దీని తర్వాత, FSSAI మార్కెట్‌లోని కొన్ని ప్రముఖ ఇంగువ బ్రాండ్‌లపై దర్యాప్తును ప్రారంభించింది. ప్రాథమిక పరీక్షలలో ఎవరెస్ట్, లాల్జీ గోధూ కంపెనీల మిశ్రమ ఇంగువ నమూనాలు నాసిరకంగా ఉన్నట్లు తేలింది.

తదనంతరం ముంబైలోని ఈ రెండు కంపెనీల లైసెన్స్ పొందిన యూనిట్ల నుండి తిరిగి నమూనాలను సేకరించారు. ఈ నమూనాలను పరీక్షల కోసం ఒక ప్రయోగశాలకు పంపారు.గుజరాత్‌లోని ఉమర్‌గావ్‌లో ఉన్న మరో ఎవరెస్ట్ యూనిట్ నుండి కూడా నమూనాలను సేకరించారు. ఈ పనిలో గుజరాత్ ఆహార శాఖకు చెందిన ఒక బృందం కూడా పాలుపంచుకుంది. పరీక్షించిన తర్వాత ఈ నమూనాలు కూడా నిర్ధారిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేవని తేలింది.

మిశ్రమ ఇంగువలో అసలైన ఇంగువ ఎంత ఉండాలి?

మిశ్రమ ఇంగువను కేవలం శుద్ధమైన ఇంగువతో మాత్రమే తయారు చేయరు. శుద్ధమైన ఇంగువను జిగురు, పిండిపదార్థం, గోధుమ పిండి వంటి పదార్థాలతో కలపడం ద్వారా దీనిని తయారు చేస్తారు. నిబంధనల ప్రకారం, ఇందులో కనీసం 5 శాతం ఆల్కహాల్‌లో కరిగే సారం ఉండాలి. మిశ్రమంలో ఉన్న శుద్ధమైన ఇంగువ పరిమాణాన్ని అంచనా వేయడానికి ఇది ఒక ప్రమాణం. అయితే, పరీక్షించిన ఉత్పత్తులలో 0 నుండి 3 శాతం మధ్య మిశ్రమ ఇంగువ ఉన్నట్లు గుర్తించారు. ఈ ఉత్పత్తులలో కనుగొన్న గాఢతలు సిఫార్సు చేయబడిన ప్రమాణాల కంటే గణనీయంగా తక్కువగా ఉన్నాయి. పర్యవసానంగా మిశ్రమ ఇంగువ ఉత్పత్తి అమ్మకాలపై ఖీూూా× నిషేధం విధించింది.ఈ దర్యాప్తు కేవలం కల్తీ చేసిన ఇంగువకు మాత్రమే పరిమితం కాలేదు. లాల్జీ గోధూ యూనిట్ నుండి తీసుకున్న ఆరు వేర్వేరు రకాల అసలైన ఇంగువ నమూనాలను కూడా పరీక్షించారు. నిబంధనల ప్రకారం.. అసలైన ఇంగువలోని పిండిపదార్థం (స్టార్చ్) 1 శాతానికి మించకూడదు. అయితే, ఈ ఆరు నమూనాలలో పిండిపదార్థం 15 నుండి 32 శాతం వరకు ఉంది. అంటే పిండిపదార్థం నిర్దేశించిన పరిమితి కంటే గణనీయంగా ఎక్కువగా ఉంది.అసలు FSSAI ఏ చర్యలు:విచారణ అనంతరం, వివాదాస్పదమైన మిశ్రమ ఇంగువ ఉత్పత్తి అమ్మకాలను నిషేధిస్తూ ఖీూూా× ఒక ఉత్తర్వు జారీ చేసింది. ఈ చర్యను ఆహార భద్రత, ప్రమాణాల చట్టం, 2006 కింద తీసుకున్నారు. ఈ విషయంలో అత్యంత ముఖ్యమైన అంశం ఏమిటంటే నిర్ధారిత ప్రమాణాలకు అనుగుణంగా లేని నమూనాలు కలిగిన ఉత్పత్తులపై నియంత్రణ చర్యలు తీసుకోవడం జరిగింది. అందువల్ల ఏదైనా ఆహార ఉత్పత్తికి సంబంధించి ఏ నిర్ణయం తీసుకునే ముందు ప్యాకేజింగ్ సమాచారాన్ని, సంబంధిత అధికారిక అప్‌డేట్‌లను సంప్రదించడం ఉత్తమం.

# మళ్లీ పెరిగిన బంగారం, వెండి ధరలు! తెలుగు రాష్ట్రాల్లో లేటెస్ట్ రేట్లు ఇవే



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఆదివారం బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లలో కనిపిస్తున్న అనిశ్చిత పరిస్థితులు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై నెలకొన్న అంచనాలు, డాలర్ మారకం విలువలో మార్పుల ప్రభావంతో పసిడి ధరలు మరోసారి పైకి కదిలాయి. దీంతో హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రధాన నగరాల్లో బంగారం కొనుగోలు చేసే వారికి స్వల్ప భారం పడుతోంది.తాజా ధరల ప్రకారం 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,32,850గా నమోదైంది. నిన్నటితో పోలిస్తే 10 గ్రాములపై దాదాపు రూ.550 పెరుగుదల నమోదైంది. అదే సమయంలో 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధర రూ.1,44,930కు చేరగా, గత ధరతో పోలిస్తే సుమారు రూ.600 వరకు పెరిగింది.దేశంలోని ఇతర ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నైల్లో కూడా ఇదే తరహా స్వల్ప పెరుగుదల కనిపించింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజళ)లో ఆగస్టు డెలివరీ గోల్డ్ కాంట్రాక్టులు దాదాపు 0.4 శాతం లాభంతో ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధరలు స్థిరంగా కొనసాగుతున్నప్పటికీ, భౌగోళిక ఉద్రిక్తతలు, ప్రపంచ ఆర్థిక పరిస్థితులపై ఉన్న ఆందోళనలు ఇన్వెస్టర్లను బంగారం వంటి సురక్షిత పెట్టుబడుల వైపు ఆకర్షిస్తున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.వెండి ధరల్లో మాత్రం పెద్దగా మార్పులు కనిపించలేదు. తెలుగు రాష్ట్రాల్లో ఒక గ్రాము వెండి ధర రూ.235గా ఉంది. 100 గ్రాముల వెండి రూ.23,516కు విక్రయిస్తుండగా, కిలో వెండి ధర రూ.2,35,000 నుంచి రూ.2,45,000 మధ్య కొనసాగుతోంది. స్థానిక పన్నులు, తయారీ ఛార్జీలు, నగరాన్ని బట్టి ధరల్లో స్వల్ప వ్యత్యాసం ఉండొచ్చని వ్యాపారులు పేర్కొంటున్నారు.బంగారం ధరలు గత కొన్ని రోజులుగా హెచ్చుతగ్గులకు లోనవుతున్న నేపథ్యంలో కొనుగోలు చేయాలనుకునే వారు రోజువారీ ధరలను పరిశీలించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఆభరణాల కొనుగోలులో బంగారం ధరతో పాటు మేకింగ్ ఛార్జీలు, జీఎస్టీ వంటి అదనపు ఖర్చులు కూడా ఉంటాయని గుర్తుంచుకోవాలని చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలు, డాలర్ బలపడటం లేదా బలహీనపడటం, కేంద్ర బ్యాంకుల వడ్డీ రేట్ల నిర్ణయాలు రానున్న వెండి ధరల దిశను ప్రభావితం చేసే ప్రధాన అంశాలుగా ఉండే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# వావ్.. డీమార్ట్ కంటే తక్కువ ధరలు.. ఈ స్టోర్లలో సూపర్ ఆఫర్స్.. నెలకు మస్త్ పైసల్ ఆదా..



ఇంటికి కావలసిన నిత్యావసర సరుకులు అనగానే మనదేశంలో అందరికీ ముందుగా గుర్తొచ్చేది డిమార్ట్. తక్కువ ధరలకే నాణ్యమైన సరుకులు దొరుకుతాయనే నమ్మకంతో ప్రతి నెలా అక్కడ క్యూ లైన్లలో నిలబడటం అలవాటైపోయింది. అయితే మారుతున్న డిజిటల్ యుగంలో ఆ పరిస్థితి వేగంగా మారుతుంది. మార్కెట్లోకి వచ్చిన పలు కొత్త టెక్నాలజీ యాప్‌లు, మోడరన్ రిటైల్ విభాగాలు ఇప్పుడు డిమార్ట్‌కు గట్టి సవాలు విసురుతున్నాయి. ధరల విషయంలో పోటీ పడటమే కాకుండా కస్టమర్ల సమయాన్ని ఆదా చేసే సరికొత్త వెసులుబాట్లను అందిస్తున్నాయి.

ఆన్‌లైన్ స్టోర్స్‌షాపింగ్ రంగంలో ప్రస్తుతం పెను సంచలనం సృష్టిస్తున్నవి క్విక్ కామర్స్ యాప్‌లు. ఆర్డర్ చేసిన పది నుంచి పదిహేను నిమిషాల వ్యవధిలోనే ఇంటి తలుపు తట్టే బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ వంటి యాప్‌లు, నిత్యావసర ఉత్పత్తులపై ప్రత్యేకమైన క్రాష్ డీల్స్‌ను ఆఫర్ చేస్తున్నాయి. సమయం ఆదా కావడంతో పాటు రవాణా ఖర్చులు కూడా మిగులుతుండటంతో చాలా మంది వీటివైపు మొగ్గు చూపుతున్నారు. మరోవైపు జియో మార్ట్ ఏకంగా ఎంఆర్‌పీపై 40 శాతం వరకు ఆఫర్లు ఇస్తూ, ఉచిత డెలివరీతో డిమార్ట్‌కు గట్టి పోటీనిస్తోంది. నాణ్యమైన ఆర్గానిక్ సరుకుల కోసం బిగ్ బాస్కెట్ తమ ప్రైవేట్ లేబుల్ ఉత్పత్తులపై మంచి డిస్కౌంట్లు ఇస్తుండగా.. అమెజాన్ ఫ్రెష్ , ఫ్లిప్‌కార్ట్ గ్రాసరీ పండుగలు, నెలాఖరు ఆఫర్లు, బ్యాంక్ క్యాష్‌బ్యాక్‌లతో కస్టమర్లను ఆకట్టుకుంటున్నాయి.ఆఫ్‌లైన్ స్టోర్స్‌కేవలం డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లే కాకుండా నేరుగా వెళ్లి కొనుగోలు చేసే ప్రత్యక్ష స్టోర్లలోనూ అనేక ప్రత్యామ్నాయాలు వచ్చాయి. విశాల్ మెగా మార్ట్‌లో కిరాణాతో పాటు దుస్తులు, హోమ్ అప్లయన్స్ డిమార్ట్ కంటే తక్కువ ధరలకే దొరికే సందర్భాలు ఉన్నాయి. అలాగే రిలయన్స్ స్మార్ట్ బజార్ నిర్వహించే ఒకటి కొంటే ఒకటి ఉచితం ఆఫర్లు మధ్యతరగతి జేబుకు పెద్ద ఊరటనిస్తున్నాయి. ఇక పెద్ద ఎత్తున బల్క్ కొనుగోళ్లు చేసే కుటుంబాలకు మెట్రో హోల్‌సేల్ వంటి చోట్ల దక్కే హోల్‌సేల్ రేట్లు డిమార్ట్ ధరల కంటే తక్కువగా ఉంటున్నాయి.స్మార్ట్ షాపింగ్ఒకప్పుడు తక్కువ ధర అనగానే డిమార్ట్ ఒక్కటే మార్గం అనుకునే పరిస్థితి ఇప్పుడు లేదు. వినియోగదారులు షాపింగ్ చేసే ముందు ఆన్‌లైన్ యాప్‌లలో లభించే కార్డ్ ఆఫర్లు, ఉచిత డెలివరీ కూపన్లతో పాటు ఆఫ్‌లైన్ ఆఫర్లను పోల్చి చూసుకుంటే.. సమయంతో పాటు ప్రతినెల వేల రూపాయల బడ్జెట్‌ను సులువుగా ఆదా చేసుకోవచ్చు.

# ఆయన తినే రైస్ మనం తినలేము.



చిత్ర పరిశ్రమలో బతికినంత కాలం కింగ్ నాగార్జున లాగా బతకాలి అని ఎంతోమంది హీరోలు కోరుకుంటుంటారు. ఆయన రిచ్‌నెస్ పక్కన పెడితే, ఆయన లైఫ్‌స్టైల్, శారీరక నిర్మాణం, ఆహారపు అలవాట్లు, ఆరోగ్యం ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తాయి. నాగార్జునగారి వ్యక్తిగత మేకప్ మ్యాన్ చంద్ర, ఆయన ఆహార, ఆరోగ్య రహస్యాలను, ఫిట్‌నెస్ ప్రయాణాన్ని ఇటీవల ఒక యూట్యూబ్ ఇంటర్వ్యూలో వివరంగా పంచుకున్నారు. నాగార్జున ఆహారం విషయంలో అత్యంత క్రమశిక్షణతో ఉంటారని చంద్ర వెల్లడించారు. ఆయన వారంలో ఐదు రోజులు మామూలు ఆహారాన్నే తీసుకుంటారు, కానీ "మితంగా తీసుకోవాలి" అనే సూత్రాన్ని పాటిస్తారు. ఎక్కువగా తినరు. ఉదయం అల్పాహారంలో ఒక ఇడ్లీ, లేదా ఒక వడ, లేదా ఒక గారె మాత్రమే తీసుకుంటారని తెలిపారు. మళ్ళీ ఆకలి వేసినప్పుడే తింటారని, ఆకలి లేనిదే తినరని స్పష్టం చేశారు. చాలా మంది లాగా ఆకలి ఉన్నా లేకపోయినా దొరికింది తినేయరని చంద్ర వివరించారు. మధ్యాహ్న భోజనంలో నాగార్జునగారికి కొన్ని ప్రత్యేకమైన వంటకాలు తప్పనిసరిగా ఉండాలి. రోజూ బెండకాయ, హాట్ చిప్స్ ఆయన డైట్‌లో ఉంటాయి. అన్నం విషయంలో దంపుడు బియ్యం (పొట్టు తీయనివి) మాత్రమే తింటారు. ఇవి పాత రోజుల్లో తినే పద్ధతికి దగ్గరగా ఉంటాయని చంద్ర పేర్కొన్నారు. అన్నం చాలా మెత్తగా, దాదాపు చివిడిపోయినట్లు ముద్దగా ఉండాలని ఆయన కోరుకుంటారని, అది అందరూ తినలేరని చంద్ర నవ్వారు. దంపుడు బియ్యంతో పాటు రసం, ఒక అరటిపండు కూడా ఆయన ఆహారంలో భాగం. ఇవన్నీ కూడా తక్కువ మోతాదులోనే తీసుకుంటారని వివరించారు. శనివారం రాత్రి నుండి నాగార్జునగారికి ఇష్టమైన ఆహారం పాంప్లెట్ చేప అని చంద్ర వెల్లడించారు. అవుట్‌డోర్ షూటింగ్స్‌కు

# ఇప్పుడు అమ్మ నా పక్కన ఉంటే బాగుండేది.



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరీ ప్రియ జంటాగా నటించిన లేటెస్ట్ మూవీ చెన్నై లవ్ స్టోరీ. జూలై 24న థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలోనే ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించిన నేపథ్యంలో శ్రేయాస్ మీడియా నిర్వహించిన సక్సెస్ మీట్‌లో కథానాయిక శ్రీ గౌరీ ప్రియ మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. ఈ విజయం తనకెంతో ప్రత్యేకమని, కొంత భావోద్వేగంగా ఉన్నానని ఆమె తెలిపారు. తన దివంగత తల్లిని గుర్తుచేసుకుంటూ, తన సక్సెస్ తన తల్లి చూసుంటే ఎంతో సంతోషించేవారని పేర్కొన్నారు. అయితే, తన తల్లి తనను చూస్తోందని, ఆమె ఆశీస్సుల వల్లే ఈ పేరు వచ్చిందని గౌరీ ప్రియ అన్నారు. తల్లిదండ్రుల మద్దతు లేకుండా తాను ఏదీ సాధించలేనని, తన తండ్రికి కూడా కృతజ్ఞతలు తెలిపారు."ఇంతటి మంచి పేరు, సక్సెస్ వస్తున్న ఈ సమయంలో మా అమ్మ నా పక్కన ఉండి ఉంటే ఎంతగానో సంతోషించేది. నన్ను ఇలా చూసి ఉంటే ఎంత బాగుండేదో అని చుట్టుపక్కల అందరూ అంటున్నారు. కానీ నాకు తెలుసు.. నా అమ్మ ఎప్పటికీ పైనుంచి నన్ను చూస్తూ ఆశీర్వదిస్తూనే ఉంటుంది" అంటూ భావోద్వేగానికి గురైంది.ఒక అమ్మాయి ప్రేమిస్తే ఎలా ఉంటుందో, ఆమె ప్రేమ గెలిచినా, విఫలమైనా ఆ కోణం నుండి సినిమాను చూపించాలనే ఆలోచన చేసినందుకు రచయిత సాయి రాజేష్‌కి, అలాగే తనను ఎంపిక చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అందమైన కథను అద్భుతంగా డైరెక్ట్ చేసిన రవి నంబూరికి హ్యాట్సాఫ్ చెప్పారు. సహనటుడు కిరణ్ అబ్బవరం గురించి మాట్లాడుతూ, ఒక ప్రేమకథలో రెండు పాత్రల మీద రెండున్నర గంటలు కథను నడిపించడం కష్టమైన విషయమని, కానీ కిరణ్ అద్భుతంగా నటించారని కొనియాడారు. కిరణ్‌లో ఒక మంచి స్నేహితుడిని కనుగొన్నానని, తనను ఎప్పుడూ జాగ్రత్తగా చూసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. సిరి, పూజ, మహేందర్, నవీన్, త్రిగుణ్ సహా చిత్ర యూనిట్‌లోని ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. చివరగా, ఒక తెలుగు అమ్మాయిగా, తన కెరీర్‌లో ఇంత తొందరగా ఇంత మంచి కథ, పాత్ర లభించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని శ్రీ గౌరీ ప్రియ అన్నారు.

# కొత్తింట్లోకి అడుగుపెట్టిన టాలీవుడ్ హీరోయిన్..



టాలీవుడ్ అందాల తార, తన సహజ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న నటి ఈషా రెబ్బా జీవితంలో ఒక మైలురాయిని సాధించారు. టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ తాజాగా నూతన గృహంలోకి అడుగుపెట్టారు. కుటుంబ సభ్యుల సమక్షంలో అత్యంత నిరాడంబరంగా మరియు వేడుకగా ఈ గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. కొత్త ఇంటిలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఈషా రెబ్బా కుటుంబ సభ్యులు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ శుభకార్యంలో భాగంగా ఇంట్లో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం జరిపించారు. సాంప్రదాయ వస్త్రధారణలో పూజా కార్యక్రమాలలో పాల్గొన్న ఈషా రెబ్బా ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. సొంత ఇల్లు కట్టుకోవడం లేదా కొనుగోలు చేయడం ప్రతి ఒక్కరి జీవితంలో ఒక పెద్ద కల అని, ఆ కల నెరవేరడం చాలా ఆనందంగా ఉందని ఆమె సన్నిహితులతో పంచుకున్నారు.ఈ గృహప్రవేశ వేడుకకు సంబంధించిన అందమైన ఫోటోలను ఈషా రెబ్బా తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఈ ఫోటోలలో కొత్త ఇల్లు చాలా అందంగా, ప్రశాంతమైన వాతావరణంలో కనిపిస్తోంది. ఈ పోస్ట్ చూసిన అభిమానులు, తోటి సినీ ప్రముఖులు మరియు నెటిజన్లు ఈషా రెబ్బాకు సోషల్ మీడియా వేదికగా పెద్ద ఎత్తున అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. "కొత్త ఇంల్లు చాలా అందంగా, ప్రశాంతమైన వాతావరణంలో కనిపిస్తోంది. ఈ పోస్ట్ చూసిన అభిమానులు, తోటి సినీ ప్రముఖులు మరియు నెటిజన్లు ఈషా రెబ్బాకు సోషల్ మీడియాటిలోకి అడుగుపెట్టిన మీకు అభినందనలు, మీ భవిష్యత్తు మరింత ఉజ్వలంగా సాగాలి" అంటూ కామెంట్లు పెడుతున్నారు.లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈషా రెబ్బా, ఆ తర్వాత వైవిధ్యమైన చిత్రాలతో మంచి నటిగా పేరు తెచ్చుకున్నారు. కేవలం తెలుగులోనే కాకుండా ఇతర భాషా చిత్రాలలోనూ నటిస్తూ బిజీగా ఉన్న ఈషా, తాజాగా కొత్తింటికి మారడంతో ఆమె అభిమానులు మరింత సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఎల్లమ్మలో ఈ యంగ్ హీరోయిన్ ఫిక్స్.?




తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన బలగం సినిమాతో ఒక్కసారిగా ప్రేక్షకుల మనసులు దోచేశాడు కమెడియన్ వేణు. కమెడియన్ గా ప్రస్థానం మొదలు పెట్టి సినిమాలు, టీవీ షోలు చేసి ఆ తర్వాత దర్శకుడిగా మారాడు. కెరీర్ బిగినింగ్ లో చిన్న చిన్న పాత్రల్లో కనిపించిన వేణు, ఆతర్వాత కమెడియన్ గా రాణించాడు. సినిమాలతో పాటు జబర్దస్త్ లాంటి కామెడీ షోలో ఎన్నో స్కిట్స్ చేసి నవ్వులు పూయించాడు. వేణు దర్శకుడిగా మారి చేసిన మొదటి సినిమా బలగం ఎంత పెద్ద విజయం సాదించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ సినిమాకు ఏకంగా నేషనల్ అవార్డు కూడా వచ్చింది. బలగం లాంటి సినిమా చేసిన తర్వాత వేణు గ్యాప్ ఇచ్చి ఇప్పుడు ఎల్లమ్మ సినిమాతో రాబోతున్నాడు.ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నాడు రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, వీడియో గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. అయితే ఈ సినిమాలో దేవికి జోడీగా నటించే హీరోయిన్ గురించి ఆసక్తికర చర్చ జరుగుతుంది. మొదటి సారి దేవిశ్రీ ప్రసాద్ హీరోగా నటిస్తున్నారు. ఆయన పక్కన ఎవరు సెట్ అవుతారా అన్న క్యూరియాసిటీ అందరిలోనూ మొదలైంది. ఇప్పటికే ఈ సినిమాలో హీరోయిన్ గా సాయి పల్లవి నటిస్తుందని టాక్ వచ్చింది.. ఆ తర్వాత ఆమె కాదు కీర్తిసురేష్ నటిస్తుందని వార్తలు వచ్చాయి. ఆతర్వాత ఆమె కాదు మృణాల్ ఠాకూర్ ని వార్తలు వినిపించాయి. ఇక ఇప్పుడు ఓ యంగ్ హీరోయిన్ పేరు తెరమీదకు వచ్చింది.ఆహీరోయిన్ ఎవరో కాదు అనంతిక. ఈ అమ్మడు మ్యాడ్ సినిమాలో నటించి మెప్పించింది. ఆతర్వాత ఎనిమిది వసంతాలు అనే సినిమాలో నటించింది. ఇక ఇప్పుడు రోమాంచికం అనే సినిమా చేస్తుంది. ఇలా వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఈ చిన్నది. ఇప్పుడు ఎల్లమ్మ సినిమాకు సెలక్ట్ అయ్యిందని టాక్ వినిపిస్తుంది. ఇటీవలే టెస్ట్ కట్ కూడా జరిగిందని. ఆల్మోస్ట్ ఈ అమ్మడు హీరోయిన్ గా ఫిక్స్ అయ్యిందని

# పెళ్లిపై తన అభిప్రాయాన్ని నిక్కచ్చిగా చెప్పిన నందిని రెడ్డి..



తెలుగు సినీ దర్శకురాలు నందిని రెడ్డి ఓ ఇంటర్వ్యూలో తన సినీ కెరీర్, వ్యక్తిగత జీవితంపై అనేక ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తన మొదటి సినిమా అలా మొదలైంది స్క్రిప్ట్ చెప్పే సమయం నుంచి విడుదలకు దాదాపు ఆరేళ్ల సమయం పట్టిందని, ఈ కాలం తన జీవితంలో అత్యంత కష్టమైన దశ అని ఆమె పేర్కొన్నారు. తన స్నేహితులు డాక్టర్లుగా స్థిరపడి, ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న సమయంలో తాను మాత్రం సినిమా కోసం పోరాడాల్సి వచ్చిందని, అప్పుడప్పుడు తాను తప్పు చేశానా అని కూడా అనిపించేదని నందిని రెడ్డి గుర్తుచేసుకున్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడినప్పుడు, స్నేహితులు బిల్లులు కట్టేవారని, తాను పాకెట్ మనీ కోసం వరల్డ్ స్పేస్ కంపెనీలో రేడియో జాకీగా పనిచేసినట్లు తెలిపారు. అప్పుడు నెలకు 20,000 రూపాయలు వచ్చేదని, వాటితో తన టూ-వీలర్ పెట్రోల్ ఖర్చులు పోగా, కొంత మిగిలేదని వివరించారు. అలా మొదలైంది సినిమా కోసం మొదట 5 లక్షల రూపాయలు రెమ్యునరేషన్‌గా ఇచ్చారని, తరువాత తమిళ రైట్స్ అమ్ముడయ్యాక 20 లక్షలు అదనంగా లభించాయని ఆమె చెప్పారు. ఈ డబ్బుతో తన తల్లి పదేళ్ల పాత అప్పును తీర్చినట్లు నందిని రెడ్డి తెలిపారు. అప్పట్లో రౌడీ షీటర్లు ఇంటికి వచ్చి బెదిరించేవారని, సినిమా రిలీజ్ అయిన తర్వాత డబ్బు ఇస్తానని నమ్మకంగా చెప్పి వారిని పంపించేసి, సినిమా హిట్ అయ్యాక నిర్మాత దాము గారి నుంచి డబ్బు తీసుకొని అప్పు తీర్చినట్లు వివరించారు.

# ఆ హీరో అంటే పిచ్చి.. అతనితో మూవీ డేట్‌కు వెళ్తా



టాలీవుడ్ లో ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా దూసుకుపోతోంది పంజాబీ ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. 'హిట్ 2', 'గుంటూరు కారం', 'లక్కీ భాస్కర్', అనగనగా ఒక రాజు వంటి చిత్రాలతో వరుస విజయాలను అందుకుంటూ ఇండస్ట్రీలో 'లక్కీ ఛామ్'గా మారిపోయింది. కేవలం టాలీవుడ్‌లోనే కాకుండా కోలీవుడ్‌లోనూ విజయ్ దళపతి సరసన నటించి అక్కడి ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ ఆచి తూచి సినిమాలు చేస్తూ మెప్పిస్తుంది. కాగా గతంలో ఈ ముద్దుగుమ్మ ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఓ ఇంటర్వ్యూలో.. "ఒకవేళ మీరు సినీ పరిశ్రమకు చెందిన ఏ హీరోతోనైనా 'మూవీ డేట్' (సినిమాకు వెళ్లడం) కి వెళ్లాల్సి వస్తే.. ఎవరిని ఎంచుకుంటారు?" అని యాంకర్ అడగ్గా ఆసక్తికర సమాధానం చెప్పింది.ఆ ప్రశ్నకు మీనాక్షి ఏమాత్రం తడుముకోకుండా, ఎంతో ఉత్సాహంగా కోలీవుడ్ స్టార్ హీరో శింబు పేరును చెప్పింది. "నేను మూవీ డేట్‌కు వెళ్లాలనుకుంటే ఖచ్చితంగా శింబు సార్‌తోనే వెళ్తాను" అంటూ చాలా ఎగ్జైటింగ్‌గా సమాధానం ఇచ్చింది. శింబు స్క్రీన్ ప్రెజెన్స్, ఆయన నటన అంటే తనకు చాలా ఇష్టమని ఈ బ్యూటీ పేర్కొంది. శింబుపై మీనాక్షి చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.